



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 360 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | శనివారం 31 ఆగస్టు 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## వద్వాన్ నౌకాశ్రయానికి మోడీ శంకుస్థాపన



**ముంబై :** మహారాష్ట్రను ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించారు. ఈ సందర్భంగా పాల్ఘర్ లోని వద్వాన్ పోర్టుకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు మొత్తం వ్యయం సుమారు రూ. 76 వేల కోట్లు ఖర్చుపెట్టబోతున్నారట. వీటితోపాటు 1560 కోట్ల విలువైన 218 ఫిషరీస్ ప్రాజెక్టులను కూడా ప్రధాని నరేంద్ర మోడీ శంకుస్థాపన **మిగతా 2లో..**

## బీజేపీలో చేరిన మాజీ సీఎం చంపై సోరెన్



**రాంచీ:** అసెంబ్లీ ఎన్నికల ముందు జారండ్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. జేఎంఎంకు రాజీనామా చేసిన మాజీ ముఖ్యమంత్రి చంపై సోరెన్ భారతీయ జనతా పార్టీలో చేరారు. బీజేపీ సీనియర్ నాయకుల సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకున్నారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ, బీజేపీ జారండ్ అధ్యక్షుడు బాబూలాల్ **మిగతా 2లో..**

## సుప్రీం కోర్టు కేసుల అనకొండ



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** కేసు గెలిచినవాడు ఓడినవాడు ఇద్దరూ ఏడ్చారట.. ఒకరు ఎలాగైనా గెలిచేందుకు ఆస్తులను అమ్ముకోగా.. మరొకరు లాయర్ ఖర్చులకు ఆస్తులను అమ్ముకున్నారని చెప్పే ఉద్దేశంలో ఇలా వ్యవహరిస్తుంటారు. ఎంతకూ తెగని కేసులు విచారణల జాప్యం కోర్టుల్లో సరిపడా న్యాయమూర్తులు లేని వైనం.. వీటన్నిటినీ లెక్కగడతూ పై ఉదాహరణలు చెబుతుంటారు. అయితే, ఇదంతా న్యాయ **మిగతా 2లో..**

## తరుముకొస్తోన్న ఆస్నా తుఫాన్..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్**

భారీ వర్షాలు, వరదలతో అల్లాడుతున్న గుజరాత్‌కు మరో గండం పొంచివుంది. అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడనం.. వాయుగుండంగా మారింది. వచ్చే 24 గంటల్లో తుఫాన్‌గా మారబోతోంది. దీని ప్రభావంతో **మిగతా 2లో..**

## సర్కారీ మద్యం షాపులకు గుడ్ బై

- కొత్త పాలసీలో పూర్తిగా ప్రైవేటు మద్యం దుకాణాలే!
- తెలంగాణ పాలసీకే ప్రభుత్వ వర్గాల మొగ్గు?
- దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా నిర్ణయం
- దుకాణాలకు ఆన్‌లైన్‌లో లాటరీ ప్రక్రియ
- 2 వేల కోట్ల ఆదాయం రావచ్చని అంచనా
- షాపుల్లో మళ్లీ పర్మిట్ రూమ్‌లకు అనుమతి
- సెప్టెంబరు మొదటి వారంలో నోటిఫికేషన్
- అక్టోబరు 1 నుంచి కొత్త మద్యం పాలసీ




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రభుత్వ మద్యం షాపులకు గుడ్‌బై చెప్పడానికి రంగం సిద్ధమైంది. గత వైసీపీ ప్రభుత్వంలో అమలైన మద్యం పాలసీ ముగింపు దశకు చేరింది. సెప్టెంబరు తర్వాత రాష్ట్రంలో ఎక్కడా ప్రభుత్వ మద్యం దుకాణాలు కనిపించవు. పూర్తిగా ప్రైవేటు **మిగతా 2లో..**

## ఉచ్చు బిగుస్తోంది !

- ముంబై నటి కేసుపై సర్కారు సీరియస్
- నేడు విజయవాడకు కాదంబరి జెత్వానీ
- వేధింపులపై వాంగ్మూలం ఇచ్చే అవకాశం
- 1నే ఏపీ పోలీసులపై ముంబైలో ఫిర్యాదు
- అక్రమ అరెస్టుపై విచారణకు వినతి



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** 'నన్ను బ్లాక్‌మెయిల్ చేసి, బెదిరించి నా పొలాన్ని రాయించుకుంది' అంటూ కాదంబరి జెత్వానీపై వైసీపీ నేత కుక్కల విద్యాసాగర్ రావు ఈ ఏడాది ఫిబ్రవరి 2న **మిగతా 2లో..**



# రాష్ట్రంలో మియావకీ విధానంలో వనాల అభివృద్ధి

- మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి
- రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యతను తీసుకుందాం
- గత ప్రభుత్వ హయాంలో రూ.19 వేల కోట్ల ఎర్రచందనం, సహజ వనరలు దోపిడీ
- మేం పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తాం
- ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

'అరణ్య కాండమ్ చదివితే మొక్కలు, చెట్ల విశిష్టత తెలుస్తుంది. చెట్లు నుంచి మనం ప్రతి రోజూ ఎంత ప్రయోజనం పొందుతున్నామో అర్థం అవుతుంది. వృక్షాలకు మనం ఎంత రుణపడ్డామో తెలుస్తుంది. చెట్టును పదిమంది సంతానంతో సమానంగా చూస్తారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటి పెద్ద కొడుకుగా భావిస్తారు. ఓ చెట్టు చేసే మేలు అంతాఇంతా కాదు. పచ్చదనంతో రాష్ట్రం సుందరంగా, శుభకరంగా ఉంటే అది ప్రజలందరికీ మంచిద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎకో పార్కులో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి డా. పెమ్మసాని **మిగతా 2లో..**




## అమరావతిలో 'ఏ' అంటే ఆర్టిఫిషియల్ 'ఐ' అంటే ఇంటెలిజెన్స్!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతికి మంచి రోజులు వచ్చాయనే మాటలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఏపీలో ఏ అంటే అమరావతి, పీ అంటే పోలవరం అని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో అమరావతి విషయంలో చంద్రబాబు మరో కీలక నిర్ణయం **మిగతా 2లో..**

## కబ్జా కోరల్లో అల్లవరం హై స్కూల్ స్థలం ఆక్రమణ



4

## షర్మిలమ్మ లిస్ట్‌ని కాంగ్రెస్ పక్కన పెట్టేసిందా?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీ కాంగ్రెస్ చీఫ్ గా ఎకాఎకిన వైఎస్ షర్మిల అయిపోయారు. దానికి కారణం ఆమె తండ్రి వైఎస్సార్ కావడం. అలాగే అన్న వైఎస్ జగన్ ఏపీ సీఎం గా ఉండడం. ఈ రెండు నీడలే ఆమెను కాంగ్రెస్ గొడుగు కిందకు చేర్చాయి. ఉన్నట్లుండి పెద్ద **మిగతా 2లో..**

## ప్రత్యేక హోదా కోసం కేఏ పాల్ పోరాటం



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రత్యేక హోదా అన్నది ఇపుడు ఎక్కడైనా వినిపిస్తోందా. మెయిన్ స్ట్రీమ్ పార్టీలు అన్నీ ఆ విషయమే మరచిపోయాయి. ఇంకా చెప్పాలీ అంటే అసలు ఏ మాత్రం పట్టింపు లేనట్లుగా వ్యవహరి **మిగతా 2లో..**



## ఒకే పడవలో ప్రయాణం !

### కేసీఆర్ అండ్ జగన్

**అమరావతి/హైదరాబాద్ విశ్వంవాయిస్ న్యూస్ :**

ఇద్దరూ అన్నదమ్ములుగా మెలిగారు. ఇద్దరూ ఒకరి మేలు మరొకరు కోరుకున్నారు. ఏపీలో జగన్ గెలవాలని 2014 నుంచే కేసీఆర్ కోరుకున్నారు. అది 2019లో సాకారం అయింది. ఇక 2024లోనూ వైసీపీయే అధికారంలోకి వస్తుందని అక్కడ కేసీఆర్ కేటీఆర్ జోస్యాలు చెప్పారు. కానీ జరిగింది **మిగతా 2లో..**

## మొక్కల పెంపకాన్ని బాధ్యతగా భావించాలి

### నేడు మనం నాటే మొక్కలే రేపు మనల్ని కాపాడుకుంటాయి


### వన మహోత్సవ వేడుకల్లో మంత్రి కొల్లు రవీంద్ర




**మచిలీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** రేపటి తరాలకు మనం అందించే ఏకైక ఆస్తి పర్యావరణం మాత్రమేనని, దాన్ని కాపాడుకోవడం కోసం ప్రతి ఒక్కరూ కొన్ని మొక్కల్ని దత్తత తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నంలోని హైనీ **మిగతా 2లో..**

## ప్రజలిచ్చిన ఓటమి కాదు

### ఎన్నికల ఫలితాలపై రోజా వ్యాఖ్యలు!



**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో **మిగతా 2లో..**

## విద్యార్థుల ప్రోగెషన్‌లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తాం

### చంద్రంపాలెం జడ్పీహెచ్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి లోకేష్

### మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** బడిబాట కార్యక్రమంలో భాగంగా విశాఖలోని చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాలకు విచ్చేసిన మంత్రికి విద్యార్థులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలతో భారీగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీ దేవి విగ్రహానికి మంత్రి పూలమాల వేశారు. పాఠశాల ఆవరణలో **మిగతా 2లో..**

(మొదటిపేజీ తరువాయి)

## వద్వాన్ నౌకాశ్రయానికి మోడీ శంకుస్థాపన

చేశారు. రాష్ట్రంలోని పాల్ఘర్ లో శుక్రవారం వద్వాన్ నౌకాశ్రయానికి ప్రధాని మోడీ శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ నౌకాశ్రయాన్ని రూ.76 వేల కోట్ల నిధులతో నిర్మించనున్నారు. ఈ భారీ జలాంతర్గత పోర్ట్ భారత్‌లోనే అతిపెద్ద కంటైనర్ పోర్ట్. అయితే ఈ పోర్ట్ నిర్మాణానికి వద్వాన్ గ్రామస్తులు, బందర్ విరోధి సంఘర్ష సమితి సభ్యులు, స్థానిక మత్స్యకారులు అప్పట్లో తీవ్ర నిరసనలు వ్యక్తం చేశారు. ఈ పోర్ట్ నిర్మాణం వల్ల పర్యావరణానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని, అంతేకాదు, మత్స్యకారుల జీవనోపాధిపై కూడా దెబ్బపడుతుందని మత్స్య కారులు తీవ్ర ఆందోళనలు చేస్తున్నారు. 1997 లోనే మహారాష్ట్ర ప్రభుత్వం వద్వాన్ పోర్ట్ ప్రతిపాదనలు చేసింది. అయితే, పాల్ఘర్ గ్రామస్తులు ఈ నిర్మాణానికి వ్యతిరేకంగా తీవ్ర నిరసనలు తెలిపారు.

## బీజేపీలో చేరిన మాజీ సీఎం చంపై సోరెన్

మరాండీ సమక్షంలో చంపై సోరెన్ తన మద్దతుదారులతో కలిసి పార్టీలో చేరారు. కాషాయ పార్టీలోకి స్వాగతించిన తర్వాత చంపై సోరెన్ తీవ్ర భావోద్వేగానికి గురైనట్లు కనిపించింది. జేఎంఎం అధినేత శిబు సోరెన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరున్న చంపై.. కొంతకాలంగా ఆ పార్టీ తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అయితే, హేమంత్ సోరెన్ జైలు నుంచి విడుదలైన తర్వాత ముఖ్యమంత్రి బాధ్యతల నుంచి చంపై సోరెన్ వైదొలగారు. సీఎం పగ్గాలు మళ్లీ హేమంత్ సోరెన్ చేతికి వెళ్లిపోయాయి. ఈ క్రమంలో సొంత పార్టీ అధినాయకత్వంపై చంపై సోరెన్ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. జేఎంఎం పార్టీలో తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాల్సిన సమయం వచ్చిందని చంపై ఇటీవల వ్యాఖ్యానించారు. ఈ క్రమంలోనే బీజేపీ అగ్రనాయకత్వంతో భేటీ అయిన చంపై.. జేఎంఎం ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి పదవులకు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. ఆదివాసులు, దళితులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల కోసం తన పోరాటం కొనసాగుతుందన్న చంపై సోరెన్.. తాజాగా శుక్రవారం బీజేపీలో చేరిపోయారు.

## సుప్రీం కోర్టు కేసుల అనకొండ

వ్యవస్థను కించపరచడమో, అవమానించడమో కాదు.. అక్కడి పని ఒత్తిడిని పరోక్షంగా గట్టిగా చెప్పడమే.

**8 నెలల్లో 3 వేల కేసులు :** ప్రపంచంలోనే అతిపెద్ద న్యాయ వ్యవస్థ మనది. అంతేకాదు.. కేసుల సంఖ్య కూడా ఎక్కువే. సివిల్, క్రిమినల్ వ్యాజ్యాలు కోర్టులను ముంచెత్తుతుంటాయి. ఇవికాక వివిధ దర్యాప్తు సంస్థలు నమోదు చేసేవి. ఈ తాకిడి కింది కోర్టు నుంచి సుప్రీం కోర్టు స్థాయి వరకు ఉంటుంది. దేశ సర్వోన్నత న్యాయస్థానం అయిన సుప్రీం కోర్టులో ఈ ఏడాది జనవరి వరకు ఉన్న పెండింగ్ కేసులు 80,221. కానీ, ప్రస్తుతం ఆ సంఖ్య 83 వేలకు చేరింది. ఇది ఆల్ టైమ్ గరిష్ఠం కావడం గమనార్హం. కాగా, కేసుల తాకిడి కారణంగా.. సుప్రీం కోర్టులో జడ్జిల సంఖ్యను 31కి పెంచారు. 2009లో వీరి సంఖ్య 26. అయితే పదేళ్లలో పెండింగ్ కేసులు 8 రెట్లు పెరిగాయట. అంటే.. జడ్జిల నియామకం కంటే పోగవుతున్న కేసులు చాలా రెట్లు ఎక్కువని స్పష్టం అవుతోంది.

**4 ఏళ్లలో 20 వేల పెరుగుదల? :** 2020లో అంటే కొవిడ్ కు ముందు సుప్రీం కోర్టులో పెండింగ్ కేసులు 65 వేలు మాత్రమే. మరుసటి సంవత్సరానికి అది 70 వేలకు, 2022లో 79వేలకు చేరింది. ఇక రెండేళ్లలో 4 వేల కేసులు పెరిగాయి. దీంతో 83 వేలకు చేరాయి. కాగా, 27, 604 కేసులు (33 శాతం) ఏడాది వ్యవధిలోపేనని గణాంకాలు చెబుతున్నాయి. ఈ సంవత్సరం 38,996 కొత్త కేసులు రాగా.. 37,158 కేసులను కొట్టివేశారు.

## ఆస్నా తుఫాన్..!

మహారాష్ట్ర కోస్తా, ఉత్తర ప్రాంతాలు సహా గుజరాత్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. కొద్ది రోజులుగా గుజరాత్‌లో అతి భారీ వర్షాలు కురుస్తోన్న విషయం తెలిసిందే. అక్కడి నదులన్నీ వరదపోటుకు గురయ్యాయి. పొంగిపొర్లుతున్నాయి. దాదాపుగా అన్ని జిల్లాల్లోనూ అసాధారణ వర్షపాతం నమోదవుతూ వస్తోంది. పల్లె, పట్టణాలు, నగరాలు అనే తేడా లేకుండా జలమయం అయ్యాయి. మూడు రోజుల వ్యవధిలో 28 మంది ఈ భారీ వర్షాలకు బలి అయ్యారు. దేవభూమి ద్వారక, ఆరావలి, పంచ్‌మహాల్, రాజ్‌కోట్, జామ్ నగర్, మహీసాగర్, పోర్బందర్, ఖేడా, అహ్మదాబాద్, మోర్బీ, జునాగఢ్, భరూచ్, వడోదర జిల్లాలు అల్లకల్లోలానికి గురయ్యాయి. 32,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. వారందరినీ సహాయ, పునరావాస శిబిరాలకు తరలించారు. ఒక్క వడోదరా జిల్లాలోనే 12,000 మందికి పునరావాసం కల్పించారు. జామ్‌నగర్ జిల్లాలో రంజిత్ సాగర్ రిజర్వాయర్ గేట్లు గరిష్ఠస్థాయి నీటి మట్టానికి చేరుకుంది. ఫలితంగా అధికారులు గేట్లు ఎత్తేశారు. వరద జలాలను దిగువకు విడుదల చేస్తోన్నారు. అదే సమయంలో విశ్వామిత్రి నది వరద తాకిడికి గురైంది. తీర ప్రాంత ప్రాంతాలను ముంచెత్తింది. గ్రామాలన్నీ జలమయం అయ్యాయి. ఈ పరిస్థితుల మధ్య- గుజరాత్‌కు తుఫాన్ ముప్పు తరుముకొస్తోంది.

## షాపులకు గుడ్ బై

షాపులే ఉండేలా ఎక్సైజ్ శాఖ కొత్త పాలసీని రూపొందిస్తోంది. ఆరు రాష్ట్రాల్లోని మద్యం పాలసీలపై ఆ శాఖ అధికారులు అధ్యయనం చేసి ఇటీవల ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. వాటిలో తెలంగాణ తరహా పాలసీనే ఉత్తమంగా ఉందనే అభిప్రాయానికి వచ్చినట్టు తెలిసింది. తాజాగా ఏర్పాటుచేసిన కేబినెట్ సబ్ కమిటీ ముందు ఈ నివేదికలు ఉంచి పాలసీకి తుది రూపు తీసుకురానున్నారు. అయితే దాదాపుగా తెలంగాణ పాలసీకే ప్రభుత్వ వర్గాలు మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది.

**దరఖాస్తులపై ఆదాయ లక్ష్యం :** రాష్ట్రంలో 2017లో చివరిసారిగా ప్రైవేటు మద్యం షాపులకు పాలసీ విడుదలైంది. 2019లో అది ముగిసిన తర్వాత అదే సంవత్సరం అక్టోబరు 1 నుంచి వైసీపీ సర్కారు ప్రభుత్వ మద్యం షాపుల పాలసీని అమల్లోకి తెచ్చింది. అప్పటివరకూ 4,380 షాపులు ఉండగా వాటిని 3,500కు కుదించి ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటు చేశారు. ఆ తర్వాత మరోసారి షాపుల సంఖ్యను 2,934కు కుదించారు. ఇవికాకుండా టూరిజం కేంద్రాల్లో షాపుల పేరుతో మొత్తం 3,392కు పెంచారు. ఇప్పుడు దాదాపుగా అదే సంఖ్యలో షాపులు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. 2023లో తెలంగాణ లిక్కర్ పాలసీ ప్రకటించినప్పుడు దరఖాస్తు ఫీజు కింద రూ.2,628 కోట్ల ఆదాయం వచ్చింది. ఇప్పుడు రాష్ట్రంలో కూడా ఆ రూపంలో కనీసం రూ.2వేల కోట్ల వరకూ వస్తుందని అంచనా వేస్తున్నారు. కొత్త పాలసీలో దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు(నాన్-రిఫండబుల్)గా నిర్ణయించారు. ఒక్కో షాపునకు సగటున 40 దరఖాస్తుల ప్రకారం చూసినా రూ.2,300కోట్ల వరకు ఆదాయం వస్తుంది. అయితే మొత్తం దుకాణాల్లో 10శాతం అంటే దాదాపు 300 వరకూ గీత కార్మికులకు కేటాయించాలి. వాటికి ఎక్కువ దరఖాస్తులు వచ్చే అవకాశం ఉండదు. దీంతో రూ.2వేల కోట్ల వరకూ ఆదాయం వస్తుందని భావిస్తున్నారు.

**అంతా ఆన్‌లైన్‌లోనే :** కొత్త పాలసీని పూర్తిగా ఆన్‌లైన్ విధానంలోకి తీసుకొస్తున్నారు. దరఖాస్తుల నుంచి లాటరీ వరకూ మొత్తం ఆన్‌లైన్‌లోనే ప్రక్రియ చేపడతారు. తొలుత లాటరీకి వెళ్లాలా? వేలం ప్రక్రియ చేపట్టాలా? అనే అంశాలపై కసరత్తు చేశారు. వేలం విధానంలో ప్రారంభంలో ఆదాయం ఎక్కువ వచ్చినా, ఆ తర్వాత స్థిరత్వం ఉండకపోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఎక్కువ ధరకు లైసెన్సులు పొందినవారు మధ్యలోనే షాపును వదిలేస్తే అది ఆదాయ నష్టంతో పాటు, ఇతర అంశాలపైనా ప్రభావం చూపుతుందని, అందువల్ల లాటరీ విధానంలో ఎంపిక చేయడమే ఉత్తమమని భావిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో తొలిసారి బార్ పాలసీని ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. అది వేలం విధానం కాగా ఇప్పుడు లాటరీ ప్రక్రియను ఆన్‌లైన్‌లో చేపట్టనున్నారు. అలాగే పాత విధానం తరహాలో షాపుల్లో పర్మిట్ రూమ్‌లకు అనుమతులు ఇవ్వనున్నారు. గతంలో ప్రైవేటు షాపు పక్కనే మద్యం సేవించేందుకు పర్మిట్ రూమ్ ఉండేది. ప్రభుత్వ షాపుల విధానంలో వాటిని తొలగించారు. దానివల్ల మందుబాబులు రోడ్లపైనే మద్యం తాగే దుస్థితి వచ్చింది. దానిని అరికట్టేందుకు రూమ్‌లకు అనుమతి ఇవ్వాలని నిర్ణయించారు.

**వారం, పది రోజుల్లో పాలసీ :** కొత్త మద్యం పాలసీని ప్రభుత్వం వారం, పది రోజుల వ్యవధిలో ప్రకటించనుంది. ప్రభుత్వ మద్యం షాపుల పాలసీ సెప్టెంబరుతో ముగుస్తుంది. అక్టోబరు 1 నుంచి ప్రైవేటు షాపుల పాలసీ అమల్లోకి వస్తుంది. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, లాటరీ ప్రక్రియను 20 రోజుల్లో పూర్తిచేసేలా షెడ్యూలు రూపొందిస్తున్నారు. మరోవైపు సెప్టెంబరు 5 నుంచి ఎక్సైజ్‌లో బదిలీలు ప్రారంభం కావాలి. ఈలోగా ఎక్సైజ్ శాఖ పునర్వ్యవస్థీకరణ జీవోలు విడుదల చేయాలి. ఒకేసారి అటు బదిలీలు, ఇటు కొత్త పాలసీ అంటే ఇబ్బందులు వస్తాయని భావించిన అధికారులు ప్రస్తుతానికి సిబ్బందిని సర్దుబాటు చేసి పాలసీ ప్రక్రియ ముగించాలని భావిస్తున్నారు. పాలసీ అమల్లోకి వచ్చాక బదిలీలు చేపట్టాలనే ఆలోచన చేస్తున్నారు.

**వైసీపీ కమీషన్ పాలసీ :** రాష్ట్రంలో తొలినుంచీ ప్రైవేటు మద్యం షాపుల పాలసీనే ఉంది. లైసెన్సీలు ప్రభుత్వం నుంచి మద్యం కొనుగోలు చేసి వాటిని షాపుల్లో విక్రయిస్తారు. ఫలితంగా వారికి 10శాతం మార్జిన్ లభిస్తుంది. అందులోనే షాపుల అద్దెలు, ఖర్చులు, సిబ్బంది జీతాలు చెల్లించుకునేవారు. 2014 తర్వాత టీడీపీ ప్రభుత్వంలో ప్రయోగాత్మకంగా 10శాతం షాపులను ఎక్సైజ్ శాఖ ద్వారా నడిపించే విధానం అమలు చేశారు. కానీ వాటిలో ప్రైవేటు షాపుల స్థాయిలో అమ్మకాలు జరగలేదు. దీంతో ప్రభుత్వ మద్యం షాపులతో ప్రయోజనం లేదని అప్పట్లోనే తొలగించారు. కానీ వైసీపీ ప్రభుత్వం పక్కా ప్లాన్‌తో ప్రభుత్వ షాపుల విధానాన్ని తీసుకొచ్చింది. ప్రభుత్వ షాపులు అయితే మద్య నిషేధం అమలు చేయడం సులభమవుతుందని మొదట్లో ప్రచారం చేసింది. కానీ రెండు నెలలకే అసలు విషయం బయటపడింది.

## ఉచ్చు బిగుస్తోంది !

ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అందుకు ఆధారంగా ఓ డాక్యుమెంట్‌ను కూడా 'సృష్టించారు'. అసలు విషయం ఏమిటంటే.. 2018లో రాసుకున్నట్లుగా ఉన్న డాక్యుమెంట్‌పై.. 2020లో ముంబైలోని జుహూలో కాదంబరి కొన్న ఫ్లాట్ చిరునామా చూపించారు. అంతేకాదు... ఆ డాక్యుమెంట్ పేపర్‌ను స్టాంప్ వెండర్ నుంచి 2023లో కొన్నట్లు దానిపై స్పష్టంగా ఉంది. ఏపీ పోలీసులు తనపై పెట్టింది తప్పుడు కేసు అనేందుకు ఇంతకంటే నిదర్శనం ఏం కావాలని కాదంబరి ప్రశ్నిస్తున్నారు.

## వనాల అభివృద్ధి

చంద్రశేఖర్ పాల్గొన్నారు. దేశీయ జాతులైన వేప, గానుగ, రావి చెట్లను కలయికగా చేసి నాటారు. మొక్కలను పెంచి, వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... "పర్యావరణాన్ని ప్రేమించి, దాన్ని పరిరక్షించడం నా మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఓ మొక్కను నాటి, దాని పరిరక్షణ బాధ్యతలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తాను. ప్రతి ఏటా నేను సొంతంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ చూసేవాడిని. ఇప్పుడు ప్రభుత్వం తరఫున రాష్ట్రం మొత్తం మీద కోటి మొక్కలు నాటే మహా క్రతువును ప్రారంభించడం సంతోషంగా ఉంది. వన మహోత్సవ సమయంలో వరుణుడు కూడా కరుణ చూపడం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది.

**చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకుందాం :** ఒక చెట్టును కూల్చడం తేలిక. కాని అది పెరడగానికి ఏళ్లు పడుతుంది. మూడు కాళ్ల ముదుసలి అని చిన్నప్పుడు పాఠం ఉండేది. ఓ ముదుసలి వ్యక్తి తినేసిన మామిడి టెంకను ఓ దారిలో నాటుతుంటే అటువైపుగా వెళుతున్న మహారాజు ఆ ముదుసలిని చూసి నవ్వుతాడు. ఈ వయసులో కూడా మామిడి ఫలాలు అనుభవించడానికి చెట్లను నాటుతున్నాడని అవహేళన చేస్తాడు. కాని ముదుసలి తాత నవ్వుతూ నేను మొక్కను నాటుతోంది ఫలాల కోసం కాదు... భావితరాల కోసం అని చెబుతాడు. ఆ మాట సత్యం. ప్రతి ఒక్కరూ భావితరాల కోసం మొక్కలు నాటాలి. ముఖ్యమంత్రి ద్వారా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయాలని భావించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు పాఠశాల విద్యార్థుల ద్వారా చేయిద్దాము. భావి తరాలకు పచ్చదనం ప్రాముఖ్యం తెలుస్తుందనే ఆలోచనతో చేశారు. భావి తరాలు ఉన్నతంగా ఉండాలనే ఆలోచన ఉంది. మనం ఎంత జాగ్రత్తగా గత తరాల నుంచి ప్రకృతిని పొందామో.. అంతే జాగ్రత్తగా భావి తరాలకు అందించాలి. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెట్లు నరికేసింది. చెట్టు నరకడం తేలికే. అయితే ఒక చెట్టు పెరగడం ఎంతో కష్టం. ఆ చెట్టు ఇచ్చే ఫలితాలు ఎంతో విలువైనవి. మన రాష్ట్రంలో 29 శాతం పచ్చదనం ఉంది. దీన్ని 50 శాతానికి పెంచాలి. దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. నవంబరు నెల కార్తీక వనసమారాధనల వరకు ఈ వన మహోత్సవం సాగుతుంది. అప్పటి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి, అవి పెద్దవి అయ్యేలా సంరక్షణ కూడా తీసుకోవాలి. సమష్టిగా మొక్కలను పెంచడం మేలు. మొక్కలను నాటిన వెంటనే పెద్దవి కావు కానీ... వాటి ఫలాలు వచ్చే తరానికి అందుతాయి. కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం. తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటేలా చూడాలి. తక్కువ స్థలంలో, అడవులు పెంచే పద్ధతిని అవలంభించాలి.

## 'ఏ' అంటే ఆర్టిఫిషియల్ 'ఐ' అంటే ఇంటెలిజెన్స్!

తీసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీచేశారు. అవును... అమరావతిపై నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా ఇప్పుడు ప్రపంచ దశా దిశా మారుస్తున్నంతగా ప్రాచుర్యం పొందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని.. ఈ మేరకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రుల రాజధాని అమరావతిని ప్రపంచ దేశాలకు చేరువ చేయాలంటే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మంత్రాన్ని పఠించాలని చంద్రబాబు ఈ సందర్భంగా అధికారులకు సూచించారు. ఇదే సమయంలో ఇంగ్లిష్ లెటర్స్ లోని అమరావతిలో మొదటి అక్షరం "ఏ", చివరి అక్షరం "ఐ" హైలెట్ అవుతూ... రాజధాని లోగోను క్రియేట్ చేయాలని తెలిపారు. ఇదే క్రమంలో... అమరావతిలో సాంకేతిక వ్యవస్థలు మెరుగుపడాలని.. 5జీ వ్యవస్థను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవాలని చంద్రబాబు సూచించారు. అదేవిధంగా.. అమరావతిలో రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు వచ్చే నెల 15లోగా వార్షిక కౌలు చెల్లించాలని చంద్రబాబు సూచించారు.

## పక్కన పెట్టేసిందా?

పదవికే అప్పగించాయి. ఏపీలో కాంగ్రెస్ కి ఏముందని అనుకోవచ్చు. ఏమి ఉన్నా లేకపోయినా పీసీసీ చీఫ్ అంత సులువుగా దక్కే పదవి కాదు. ఏపీ కాంగ్రెస్ నే నమ్ముకుని ఇంకా చాలా మంది సీనియర్ లీడర్లు ఉన్నారు. వారంతా మరే పార్టీలోకి వెళ్లేది ఉండదు. ఇక షర్మిలను ఏపీకి తేవడంలో కాంగ్రెస్ ఒక టాస్క్ ని సక్సెస్ ఫుల్ గా నెరవేర్చుకుంది. అదే వైఎస్ జగన్ ని గద్దె దించడం. అధికారంలో లేని వైసీపీ నుంచి నేతలు వలస బాట పడతారని కాంగ్రెస్ కి ఏదో నాడు వారంతా జమ అవుతారని కేంద్ర నాయకత్వం భావిస్తోంది. ఇక ఏపీలో వైసీపీ ఓటమి పాలు అయింది కాబట్టి షర్మిలకు అప్పగించిన రెండవ టాస్క్ వైసీపీ నుంచి నేతలను కాంగ్రెస్ వైపు మళ్ళించడం. ఆ పనిలో షర్మిల ఎంత మేరకు సక్సెస్ అయ్యారంటే జవాబు ఎవరికి వారుగా తెలుసుకోవాల్సిందే. కాంగ్రెస్ ఏపీ పట్ల ఎంత ఫోకస్ పెట్టిందో అన్నది వైఎస్సార్ జయంతిని ఏపీలో గ్రాండ్ గా జరపడం, దానికి తెలంగాణా సీఎం రేవంత్ రెడ్డి సహా కీలక మంత్రులు నేతలను పిలవడం అన్నీ చూశారు. అంత ఖర్చు పెట్టి ఆర్భాటంగా కార్యక్రమాలు చేసినా ఒక్కరంటే ఒక్క నాయకుడు కాంగ్రెస్ వైపు చూడలేదు. వలసలు అన్నీ టీడీపీ వైపుగానే సాగుతున్నాయి. వైసీపీ నుంచి ఇంకా ఏమైనా సాగితే జనసేన లేక బీజేపీ దిశగా వెళ్తున్నాయి. మరి లోపం ఎక్కడ ఉంది అంటే షర్మిల సింగిల్ పాయింట్ అజెండా నుంచి బయటకు రాకపోవడం వల్లనే అని అంటున్నారు. ఆమె ఎన్నికల నుంది అధికారంలో ఉన్న వైసీపీని జగన్ ని విమర్శిస్తే అది బాగా పండింది. హిట్ అయింది.

## కేఏ పాల్ పోరాటం

స్తున్నాయి. టీడీపీ జనసేన అయితే ఆ మాటను కూడా పలకాలని చూడడం లేదు. చాలా జాగ్రత్త పడుతున్నాయి. టీడీపీ కూటమి ఎన్నికల హామీలలో ఎన్నో ప్రకటించింది కానీ ప్రత్యేక హోదా గురించి మాత్రం ఎక్కడా ప్రస్తావించలేదు. అంతే కాదు చంద్రబాబు సీఎం అయిన తరువాత అనేకసార్లు ఢిల్లీ వెళ్ళి ప్రధాని మోడీని కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలసి వస్తున్నా ప్రత్యేక హోదా మాత్రం అసలు అడగడం లేదు. ప్రత్యేక హోదా సాధన సమితి అని అపుడపుడు నినదించే కొన్ని సంఘాలు ప్రజా సంఘాలు వామపక్ష సంఘాలు కూడా ఇపుడు ఆ ఊసు తలవడం లేదు. అదేంటో తెలియదు కానీ అధికారంలో ఉన్నవారు అపొజిషన్ లో ఉన్న వారు కూడా ప్రత్యేక హోదా గురించి చాలా కన్వీనియంట్ గా మరచిపోయారు. బీజేపీ అంటే మండిపడే వామపక్ష నాయకులు అదే బీజేపీతో కూటమి కట్టి అధికారంలో ఉన్న చంద్రబాబును కలుస్తూ మురిసిపోతున్నారు. మొత్తానికి మోడీ అమిత్ షా ఏదైతే కోరుకుంటున్నారో ఏపీలోని అన్ని పార్టీలూ అదే అమలు చేస్తున్నాయి. మరి ఈ నేపథ్యంలో ఒకే ఒక్కడు అన్నట్లుగా ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏ పాల్ ఏపీకి ప్రత్యేక హోదా కావాలని డిమాండ్ చేస్తూ ఏకంగా హైకోర్టులో ఒక ప్రజా వ్యాజ్యం పిటిషన్ ని దాఖలు చేశారు. ఆయన అందులో పేర్కొన్నది ఏంటి అంటే లోక్‌సభలో ఇచ్చిన హామీకి అనుగుణంగా రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తర్వులనివ్వాలని కోరారు. ప్రత్యేక హోదా అన్నది ఉత్త హామీ కాదు చట్ట సభలలో ప్రధాని హోదాలో ఇచ్చిన హామీ. దానికే అమలుకు ఠికానా లేకపోతే ఎలా అన్న పాయింట్ తోనే కేఏ పాల్ పిటిషన్ దాఖలు చేశారు. అంతే కాదు ఏపీని అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకునేలా చేయాలని, రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటుకు వీలుగా అన్ని పన్ను మినహాయింపులు, రాయితీలు ఇచ్చేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కూడా ఆ పిటిషన్ లో కోరారు. ఇక మోడీకి సైతం గుర్తుకు వచ్చేలా ఆయన చెప్పాల్సింది చెప్పారు.

## ఒకే పడవలో ప్రయాణం !

వేరు. మొత్తానికి 2019లో ఏపీలో జగన్ తెలంగాణాలో కేసీఆర్ రెండోసారి అధికారంలోకి వచ్చాక భాయీ భాయీ అన్నట్లుగా మెలిగారు. అలా కొనసాగిన ఈ బంధం ఓటమిలోనూ ఒకటిగానే చేసింది. ఇద్దరూ కొన్ని నెలల తేడాతో ఓటమి పాలు అయ్యారు. సిట్టింగులకు సీట్లు అన్నీ ఇచ్చి కేసీఆర్ ఓడితే. సెట్టింగులను భారీ ఎత్తున తప్పించి జగన్ ఓటమి పాలు అయ్యారు. ఎవరు ఏమి చేసినా ఫలితం మాత్రం ఒక్కటిగానే వచ్చింది. ఇవన్నీ ఇలా ఉంటే ఓటమి తరువాత కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ ఎస్ పార్టీ అనేక ఇబ్బందులు పడుతోంది. ఆ పార్టీలో ఉన్న వారు, కేసీఆర్ అంటే ఎంతో విధేయత చూపించేవారు అంతా అధికార కాంగ్రెస్ వైపు పరుగులు తీసారు. దానికి తోడు లోక్ సభ ఎన్నికల్లో ఒక్క ఎంపీ సీటు కూడా దక్కించుకోలేక బీఆర్ఎస్ చతికిలపడింది. ఇక బీఆర్ఎస్ ఏ విధంగా ముందుకు సాగుతుంది అన్నది ఒక చర్చగా ఉంది. ఏపీలో చూస్తే వైసీపీ కూడా అదే తీరులో ఉంది. పార్టీ ఓటమి పాలు అయ్యాక నేతలు అంతా ఒక్కొక్కరుగా జారుకుంటున్నారు. వారు పార్టీని వీడేటప్పుడు చెప్పే మాటలు కేవలం సాకులు అని అర్థం అవుతోంది. అధికారంలోకి తిరిగి వైసీపీ రాకపోవడమే అసలైన కారణం అని కూడా అంటున్నారు. కేసీఆర్ నేతలను పిలిచి పార్టీ మారవద్దు మనకు ఉన్నది మంచి కాలం అని ఎంత నచ్చచెప్పినా చేయాల్సిన పనిని వారు చేస్తున్నారు. ఏపీలో అయితే ఎంత బుజ్జగించినా వెళ్ళిపోయే వారు ఎటూ పోతారు అన్న వైఖరితో వైసీపీ అధినాయకత్వం ఉంది. మొత్తానికి చూస్తే అటూ ఇటూ ఒకే సీన్ బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి క్యూలు కడుతూంటే ఇక్కడ వైసీపీ నుంచి టీడీపీ వైపు క్యూలు కడుతున్నారు.

## బాధ్యతగా భావించాలి

స్కూల్లో నిర్వహించిన వన మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. తన చేతుల మీదుగా మొక్కలు నాటారు. విద్యార్థులకు మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు. పిల్లలకు మొక్కలు పంపిణీ చేసి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. ఒకప్పుడు మొక్కల నాటడం దిన చర్యలా సాగితే.. ఇప్పుడు అందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరం అన్నారు. చెట్లు నరికేయడం ద్వారా పర్యావరణ సమతుల్యత దెబ్బతిన ప్రకృతి వైపరీత్యాలు దాపురిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో 29 శాతం వరకు పచ్చదనం ఉందని దాన్ని 50 శాతానికి పెంచే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. జిల్లాల్లోని ప్రభుత్వ స్థలాలు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటేందుకు ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటున్నట్లు తెలిపారు.

## ప్రజలిచ్చిన ఓటమి కాదు

బలంగా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఏపీలో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాలను వైసీపీ నేతలు ఏమాత్రం జీర్ణించుకోలేకపోతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో బలంగా నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ విషయంలో కొంతమంది నేతలు తమ ఓటమికి పలు కీలక కారణాలు ఉన్నాయని చెబుతుండగా.. మరికొంతమంది మాత్రం ఇది కచ్చితంగా ప్రజలు ఇచ్చిన ఓటమి కాదంటూ కమెంట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా రోజా కూడా ఇలానే స్పందించారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో వైసీపీ ఘోర ఓటమి చవిచూసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా ఓటమిపై మాజీ మంత్రి, నగరి మాజీ ఎమ్మెల్యే రోజా స్పందించారు. ఇందులో భాగంగా... ఇది ప్రజలు ఇచ్చిన ఓటమి కాదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. నగరి నియోజకవర్గం పుత్తురులో నూతనంగా నిర్మించిన బలిజ భవన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పందించిన రోజా.. "ఎన్నికలు సునామీలా జరిగిపోయాయి.. ఇది ప్రజలు ఓడించిన ఓటమి కాదు.. ఎందుకంటే మనం ఏ తప్పూ చేయలేదు.. ఇంత ఘోరంగా ఓడిపోవాల్సిన తప్పులైతే వైఎస్సార్సీపీ నాయకత్వం, పార్టీ, ఎమ్మెల్యేలు చేయలేదనేది తాను మాత్రం గంటాపథంగా చెప్పగలను.. ఏమి జరిగిందనేది ఈ రోజు కాకపోతే రేపు బయటకైతే వస్తుంది" అని అన్నారు. ఇదే సమయంలో... "కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలుగా పనిచేసినప్పుడే కాదు.. ఇప్పుడు ప్రతిపక్షంలో కూడా మీకు అందరికీ అందుబాటులో ఉంటాను.. మాట ఇచ్చిన ప్రకారం ఇక్కడే ఉంటాను.. మీకు అందరికీ అందుబాటులో ఉంటాను.. మిమ్మల్ని మా కుటుంబ సభ్యులుగానే భావిస్తాను" అని రోజా నగరి నియోజకవర్గ ప్రజలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

## తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేస్తాం

మొక్క నాటారు.

**నెల్సన్ మండేలా గురించి తెలుసా? :** చంద్రపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వివిధ సెక్షన్లను మంత్రి తనిఖీ చేశారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద పాఠశాల అని, ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఐఐటీ వంటి ప్రముఖ విద్యాసంస్థల్లో సీట్లు పొందారని మంత్రి వారిని ఉత్తేజపరిచారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. ఓ విద్యార్థినిని టెక్ట్స్ బుక్ చూసి ఓ పేరా చదవమన్నారు. ఇంగ్లీషును చదవగలుగుతావా అని సదరు విద్యార్థినిని అడిగారు. దీంతో ఆ విద్యార్థి టెక్ట్స్ బుక్ లోని ఓ పేరా చదివి వినిపించారు. చదివి ఏం అర్థం చేసుకున్నావని, అర్థం చేసుకున్నది తెలుగులోనైనా చెప్పాలని మంత్రి సూచించారు. తెలుగులో చదివేందుకు తాను ఇబ్బందులు పడ్డ విషయాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. పేరాగ్రాఫ్ లో ఏం అర్థమైందని తరగతిలోని విద్యార్థులను అడిగారు. సదరు పేరాలో ఉన్న సౌతాఫ్రికా అంటే ఏమిటని, నెల్సన్ మండేలా గురించి తెలుసా అని మంత్రి ప్రశ్నించారు. విద్యార్థులందరూ సౌతాఫ్రికా అంటే దేశమని చెప్పారు. మనకు జాతిపిత మహాత్మా గాంధీ ఎలానో నెల్సన్ మండేలా కూడా స్వాతంత్ర్య సమరయోధుడని మంత్రి వివరించారు. బ్యూటీ ఆఫ్ డెమోక్రసీ అంటే ఏమిటో తెలుసా అని ప్రశ్నించారు. విద్యార్థుల ప్రోగ్రెషన్ లో తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా మంత్రి చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి తల్లిదండ్రుల నుంచి కూడా ఫీడ్ బ్యాక్ తీసుకుంటామన్నారు.

**విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న మంత్రి**

పాఠశాలలో ఉన్న ఆటస్థలం సరిగా లేదనే విషయాన్ని మంత్రి గుర్తించారు. వర్షంతో నీరు నిలవడాన్ని గమనించారు. సదరు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పాఠశాలలో మెరుగుపర్చాల్సిన సౌకర్యాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు వచ్చేందుకు మెయిన్ రోడ్డు దాటాల్సి వస్తోందని, ఫ్లైఓవర్ నిర్మించాలని ఓ విద్యార్థి అడిగారు. పరిశీలిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కమ్యూనిటీ హాల్, పెద్ద లైబ్రరీ నిర్మించాలని మరో ఇద్దరు విద్యార్థులు అడిగారు. పాఠశాలలో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ ఉన్నాయని, ఇంగ్లీషు ల్యాబ్ కావాలని విద్యార్థులు కోరారు. సైన్స్ ల్యాబ్ లో ఎక్విప్ మెంట్స్ ఉన్నాయా, ప్రోగ్రామింగ్ ఎవరైనా నేర్చుకున్నారా, బైజూస్ కంటెంట్ ఎలా ఉంది, టీవీలు పనిచేస్తున్నాయా అని మంత్రి ఆరా తీశారు. ఉపాధ్యాయాలు సరిగా పాఠాలు బోధిస్తున్నారా, స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్ల నాణ్యత ఏవిధంగా ఉందని అడిగి తెలుసుకున్నారు. బాగున్నాయని ముక్తకంఠంతో విద్యార్థులు చెప్పారు.

**మరుగుదొడ్ల నిర్వహణలో లోపాలను గుర్తించిన మంత్రి నారా లోకేష్**


పాఠశాలలో బాలురు, బాలికలు వినియోగిస్తున్న మరుగుదొడ్లను మంత్రి స్వయంగా పరిశీలించారు. ఫ్లోర్ అపరిశుభ్రంగా ఉండటాన్ని గమనించారు. పాఠశాలలో తాగునీరు అందించడంతో పాటు మరుగుదొడ్లలో నీటి సరఫరా మెరుగుపర్చాలని, బాలిక మరుగుదొడ్లకు సరైన డోర్లు లేవనే విషయాన్ని విద్యార్థినులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పారిశుద్ధ కార్మికులను, ఆయాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంతమంది విద్యార్థులకు ఎన్ని మరుగుదొడ్లు ఉన్నాయని ఆరా తీశారు. బాలుర మరుగుదొడ్లు సరిగా లేవన్నారు. సాధ్యమైనంత త్వరగా మరుగుదొడ్లకు మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

**పులిహోరలో కర్రీ గట్టిగా ఉంది :** మధ్యాహ్న భోజనం నాణ్యతపై విద్యార్థులను మంత్రి నారా లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పులిహోరలో కర్రీ గట్టిగా ఉంటోందని, ఒక్కోసారి పులుపుగా వస్తోందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గుడ్లు కావాలా, రాగి జావ కావాలా అని విద్యార్థులను సరదగా అడిగారు.

## ఎడిటర్ వాయిస్

# మహిళలకు గౌరవం, రక్షణ

మలయాళ చిత్ర పరిశ్రమలో లైంగిక వేధింపులపై జస్టిస్ హేమా కమిటీ ఇచ్చిన నివేదిక నేపథ్యంలో- సినిమా రంగంలోని మహిళలకు గౌరవమూ, రక్షణ చేకూర్చే చర్యలపై మరోకసారి చర్చ జరుగుతోంది. అవకాశాల కోసం పోటీ పడే ఈ రంగంలో ఆ అభిలాషనే ఆసరాగా తీసుకొని కాస్టింగ్ కౌచ్‌కు పాల్పడుతున్న సంఘటనలపై చాలాకాలంగా నిరసన వ్యక్తమవుతోంది. 2006లో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్ %ౌ% ఇలా అన్ని చోట్లా పెద్దఎత్తున మీటూ ఉద్యమం జరిగింది. తమకు ఎదురైన లైంగిక వేధింపులపై ఎందరో బాధిత మహిళలు గొంతెత్తారు. ఆ తరువాత, అంతర్గత ఫిర్యాదుల కమిటీల ఏర్పాటు వంటివి తప్ప దాదాపుగా ఏ పరిశ్రమలోనూ విచారణ జరపలేదు, ఎలాంటి నిర్దిష్ట చర్యలూ చేపట్టలేదు. కేరళలో 2017 ఫిబ్రవరిలో భావన అనే నటిపై కారులోనే కొందరు లైంగిక దాడికి ప్రయత్నించటం, ఆమె తప్పించుకొని రెండోరోజు పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిన నేపథ్యంలో- చిత్ర పరిశ్రమలో జరుగుతున్న లైంగిక వేధింపులపై పలువురు స్పందించారు. విమెన్ ఇన్ సినిమా కలెక్టివ్ (డబ్ల్యుసిసి) ఏర్పడి, ముఖ్యమంత్రి పినరయి విజయన్ కు వినతిపత్రం ఇచ్చారు. వామపక్ష ప్రభుత్వం వెంటనే స్పందించి, హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ కె.హేమ నేతృత్వాన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ ముందుకు నేరుగా వచ్చి మాట్లాడటానికి కొంతమంది వెనకాడుతున్నారని తెలిసి- ఫిర్యాదుదారుల వివరాలూ, విషయాలూ ఎట్టి పరిస్థితుల్లోనూ బయటపెట్టబోమని, ఏ రూపంలోనైనా తమకు వాంగ్మూలాలు అందజేయవచ్చునని జస్టిస్ హేమా కమిటీ ప్రకటించింది. ఎక్కువమందిని కలవటానికి, వారి ఫిర్యాదులు నమోదు చేయటానికి ప్రాధాన్యం ఇచ్చింది. రెండేళ్ల పాటు విచారణ జరిపి, 2019 డిసెంబరు 31న రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందించింది. ఆ నివేదికను బయటపెట్టమని కొందరు డిమాండు చేయగా- అంశాల్లోని సున్నితత్వం, ఫిర్యాదుదారుల గోప్యత తదితర కారణాల వల్ల నివేదిక బహిరంగంగా వెల్లడికి జస్టిస్ హేమ కమిటీ ఒప్పుకోలేదు. సున్నిత అంశాలను మినహాయించి, మిగతా అంశాలను వెల్లడించాల్సిందిగా ఇటీవల హైకోర్టు ఆదేశించటంతో ఆగస్టు 17న ఈ నివేదిక బహిర్గతమైంది. జస్టిస్ హేమా కమిటీ ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావించింది. మలయాళ సినిమా పరిశ్రమలో కొంతమంది మగ దర్శకుల, నటుల పెత్తనం సాగుతోందనిదీ ప్రశ్నించేవారిపై అనధికార నిషేధం కొనసాగుతోందనిదీ మహిళా నటులపై లైంగిక వేధింపులు సాగుతున్నాయనిదీ సర్దుకుపోవడం, రాజీపడడం అనేది ఒక సూత్రంగా అమలు చేయబడు తోందని వివరించింది. జూనియర్ నటుల పట్ల తీవ్రమైన వివక్ష ఉందని, పని ప్రదేశాల్లో బట్టలు మార్చుకోవటానికి కానీ, కాలకృత్యాలు తీర్చుకోవటానికి కానీ తగిన ఏర్పాట్లు ఉండడం లేదని పేర్కొంది. చిన్న నటులతో రాతపూర్వక ఒప్పందాలు ఉండడం లేదని, ఎక్కువ పని చేయించుకొని తక్కువ వేతనాలు ఇస్తున్నారని తెలిపింది. ఈ సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించింది. నాలుగేళ్ల క్రితం నివేదిక తనకు అందిన నాటి నుంచి సినీ పరిశ్రమలో మహిళలకు రక్షణ చర్యలను ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం చేపట్టింది. నిర్మాతల మండలితో, దర్శకులతో సంప్రదిం పులు జరిపి, షూటింగ్ ప్రదేశాల్లో మహిళలకు తగు సదుపా యాలు కల్పించేలా చర్యలు తీసుకొంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడమే ప్రధాన ఉద్దేశంగా ఉన్న కొన్ని శక్తులు ఈ నివేదికలోని సున్నితాంశాలపై రచ్చ చేస్తున్నాయి. పరిస్థితిని చక్కదిద్దటానికి, మహిళల ఆత్మగౌరవం కాపాడ్డానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే కమిటీ వేసి విచారణ జరిపించామని ముఖ్యమంత్రి పినరన్ విజయన్ మరోసారి స్పష్టం చేశారు. కేరళ సమాజంలో నెలకొని ఉన్న చైతన్యపూరిత వాతావరణం సినీ పరిశ్రమలోనూ ప్రతిబింబిస్తూ ఉంటుంది. హక్కుల పట్ల, ఆత్మగౌరవం పట్ల తగినంత ఎరుకను అక్కడి నటీనటులు ప్రదర్శిస్తారు. మీటూ ఉద్యమం జరిగినా దేశవ్యాప్తంగా ఎక్కడా ఏ ప్రభుత్వమూ ఎలాంటి కమిటీలను వేసి, విచారణ జరపలేదు. కేరళలో మాత్రమే అలాంటి ప్రయత్నం జరిగింది. జస్టిస్ హేమా కమిటీ నివేదికలో పేర్కొన్న పరిస్థితులు అన్ని సినీ పరిశ్రమల్లోనూ నెలకొని ఉన్నాయి. నటీనటులకు సమాన గౌరవం, జూనియర్ నటులకు తగు సదుపాయాల కల్పన, పారితోషికాల్లో తీవ్ర వ్యత్యాసాల నివారణ వంటివి ప్రయత్నపూర్వకంగా అన్ని సినీ పరిశ్రమల్లోనూ కల్పించాల్సి ఉంది. కేరళ వలె ప్రభుత్వాలు అన్నిచోట్లా విచారణ, అధ్యయనం జరిపించి, తగు చర్యలు తీసుకోవాలి.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్



# నెత్తుటి మరకల చరిత్ర

**అమెరికాను కనుగొన్నది యూరోప్. కానీ స్థానిక అమెరికన్ ఆదివాసుల జాతి హననానికి కారణం ఈ యూరోపియన్ ఆక్రమణదారులే. ఈ ఆక్రమణల వల్ల అమెరికా సమాజాల ఉత్పత్తి వ్యవస్థలు దెబ్బ తిని, జబ్బులు ప్రబలి లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. బొలీవియా లోని పోటోసి వెండి గనుల్లోని బానిసత్వపు పరిస్థితులు దారుణంగా ఉండేవి. భూగర్భంలో గంటల కొద్ది గడపాల్సి వచ్చేది. పైగా అక్కడ దారుణమైన వేడి ఉండేది. వీటి వల్ల 20-80 లక్షల మధ్య చనిపోయి ఉంటారని ఒక అంచనా.**

ఓడల్లో ఈ బానిసలను, ఆఫ్రికా నుండి రవాణా చేసేప్పుడు మధ్యలో మజిలీలు అవసర మయ్యేవి. అందుకోసం పోర్చుగీసు వారు ఘానాలో, ఒక కోటను కూడా నిర్మించారు. దీన్ని డచ్ వారు ఆక్రమించు కున్నాక, దాన్ని అంగోలాకు మార్చుకున్నారు. కరేబియన్, బ్రెజిల్ దేశాలలో ప్రారంభమైన చక్కెర, కాఫీ, పొగాకు, కోకో లాంటి పంటలు పండించడానికి కూడా బానిసలు అవసరమయ్యారు. బానిసల డిమాండ్ పెరుగుతూ వచ్చింది. గనుల్లో, కంటే, ఈ పంట తోటల్లో బానిసల గిరాకీ ఎక్కువ. పాశ్చాత్యుల పెత్తనానికి వెండి, చక్కెరలతో పాటు బానిసల బలవంతపు చాకిరి కూడా పునాది అయ్యింది. ఇదంతా పారిశ్రామిక విప్లవం రావడానికి రెండున్నర శతాబ్దాలకు ముందేనని గుర్తుపెట్టుకోవాలి. ఈ విధంగా ఆఫ్రికాలో బానిసలుగా పట్టుకొని పళ్ళ తోటలకు రవాణా చేయబడిన వారు ఎంతమంది ఉంటారు? 16వ శతాబ్దంలో 30 లక్షల మంది, 17వ శతాబ్దంలో, 60 లక్షల మంది, 18వ శతాబ్దంలో మరో 30 లక్షల మంది ఉంటారు. అంటే మొత్తం ఒక కోటి 20 లక్షలు అన్నమాట. అంతేకాక, భారతదేశం, చైనా నుండి వెస్టిండీస్ ఈస్టిండీస్ తోటల్లో. పని చేయడానికి తీసు కొచ్చిన వారు ఇంకా ఎందరో? దీని పర్యవసానాలు ఆఫ్రికాలో తీవ్రంగా ఉన్నాయి. ఆఫ్రికా జనాభా పెరగడం ఆగిపోయింది. వయసులో ఉన్న యువతీ యువకులను పెద్ద ఎత్తున ఆఫ్రికా నుండి రవాణా చేయడం దీనికి కారణం. ఆసియాలో, యూరోప్‌లో జనాభా బాగా పెరుగుతూ ఉంటే, ఆఫ్రికాలో ఆగిపోయింది. ప్రధాన సరుకు%ా%వెండి, చక్కెర, బానిస కానీ, అమెరికాలో అభివృద్ధి అయిన పంట తోటల ఆర్థిక వ్యవస్థకు పునాది వేసింది ఈ బానిసలు చేసిన శ్రమే. యూరోపియన్లకు చెరుకు గురించి, క్రూసేడుల సమయంలో అరబ్బుల నుండి తెలిసింది. తెలుసుకున్న తర్వాత, చెరుకు పంటలతో ప్రయోగం మధ్యధరా దీవుల్లో చేశారు. ఆ తర్వాత స్పెయిన్, పోర్చుగల్ దేశాలకు చెరుకు ను చేర్చారు. అట్లే ఆఫ్రికా తీరానికి, అక్కడి నుంచి బ్రెజిల్, ఆ తర్వాత బ్రిటిష్ కరీబియన్ దీవులకు, ఫ్రెంచ్ కరీబియన్ దీవులకు తీసుకుపోయారు. ఈ కరీబియన్ పంటతోటల ఆర్థిక వ్యవస్థ వల్ల చక్కెర ఒక ప్రపంచ సరుకుగా మారింది. చక్కెర, వెండి తర్వాత ప్రధానమైన సరుకుగా మారింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసింది. మరోవైపు, అమెరికా దక్షిణాన ఉన్న బానిసలు ఉత్పత్తి చేసిన పత్తి ఇంగ్లాండులో వస్త్ర విప్లవానికి కారణమైంది. కానీ, ఆఫ్రికా నుండి తెచ్చుకున్న బానిసలను, ఒక సరకు లాగే చూశారు. వారు లాభనష్టాల చిట్టాలో భాగం మాత్రమే. ఈ విషయాలను దాచి పునరుజ్జీవం, వైజ్ఞానిక విప్లవం ద్వారా పారిశ్రామిక విప్లవం వచ్చిందని, దాన్నుంచి పెట్టుబడిదారీ వ్యవస్థ ఆవిర్భవించింది అని వల్లిస్తూ ఉంటారు. అయితే, ఈ యూరోపియన్ దేశాలు, ఆఫ్రికా నుండి బానిసల్ని ఎలా తెచ్చుకోగలిగాయి? మొదట్లో ఆక్రమించిన స్పానిష్ అమెరికన్ గనుల నుంచి తవ్విన వెండితో బానిసలను కొన్నారు. తుపాకులతో లొంగదీసుకున్నారు. తుపాకులు, తుపాకి మందు, వస్త్రాలు, సుగంధద్రవ్యాల వ్యాపార వ్యవహారాలు చేశారు. తద్వారా బానిసల కొనుగోలు మాత్రమే కాదు, ఒక విధంగా ఆఫ్రికాలో బానిసల ఉత్పత్తికి రంగం సిద్ధం చేశారు. బ్రిటిష్, డచ్, ఫ్రెంచ్ పెట్టుబడి అంతా ఇటువంటిదే. బానిసల ద్వారా సరుకులను ఉత్పత్తి చేయడం మాత్రమే కాదు, మనుషుల్నే సరుకులుగా మార్చి వేయడం. బానిసలు ఎదుర్కొనే క్రూరత్వంపై ఎంతో సాహిత్యం అమెరికాలో వచ్చింది. ఒక బానిస, దాదాపు ఏడు సంవత్సరాలు చాకిరి చేసిన తర్వాత, అతన్ని వదిలించుకుంటారు. ఆ స్థానంలో మరో కొత్త బానిసను పెట్టుకుంటారు. చిన్నపిల్లలు నాలుగైదు సంవత్సరాల పసి వయసు నుండే, తల్లిదండ్రులతోపాటు, తోటల్లో పని చేస్తారు. ఒక బానిస చేసే శ్రమను, లాభనష్టాలను పక్కాగా బేరీజు వేసుకుంటారు. ఒక బానిస మీద ఎంత ఖర్చవుతుందో, ఎంత గిట్టుబాటు అవుతుందో లెక్కలు వేసుకుంటారు. ఆ బానిస నుంచి పెద్దగా లాభాలు రావడం లేదు అనుకున్నప్పుడు, అతన్ని తొలగించి కొత్త బానిసను తెచ్చుకుంటాడు. ఒక క్యాపిటలిస్టు యంత్రాల మీద, తరుగును లెక్కేసినట్టన్న మాట. భారత్, చైనాల పాత్ర :అమెరికాను కనుగొన్నది యూరోప్. కానీ స్థానిక అమెరికన్ ఆదివాసుల జాతి హననానికి కారణం ఈ యూరోపియన్ ఆక్రమణదారులే. ఈ ఆక్రమణల వల్ల అమెరికా సమాజాల ఉత్పత్తి వ్యవస్థలు దెబ్బ తిని, జబ్బులు ప్రబలి లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. బొలీవియా లోని పోటోసి వెండి గనుల్లోని బానిసత్వపు పరిస్థితులు దారుణంగా ఉండేవి. భూగర్భంలో గంటల కొద్ది గడపాల్సి వచ్చేది. పైగా అక్కడ దారుణమైన వేడి ఉండేది. వీటి వల్ల 20-80 లక్షల మధ్య చనిపోయి ఉంటారని ఒక అంచనా. 16-18 శతాబ్దాల మధ్య జరిగిన, ఈ విధమైన వాణిజ్య ప్రపంచీకరణ వల్ల పాశ్చాత్య దేశాలు కొల్లగట్టిన వెండి, చైనా భారతదేశాలకు చేరింది. సిల్కు పింగాణి సుగంధ ద్రవ్యాలు, పత్తి లాంటివి కొనడానికి ఈ వెండిని యూరోప్ వాడింది. తూర్పు దేశాల వ్యాపారానికి, స్పానిష్ వెండి పునాదిగా ఉంది. ఇక, డచ్, ఫ్రెంచ్, బ్రిటిష్ బానిసలతో కరీబియన్ తోటల్లో, చక్కెరను పండించి, ప్రపంచ మార్కెట్లో అమ్ముకొన్నాయి. బానిసల సరఫరా కాంట్రాక్టులు కూడా చేసి వ్యాపారం చేసుకున్నారు. వెస్టిండీస్, మారిషస్ చెరుకు తోటల్లో, బ్రిటన్, ఈస్ట్ ఇండీస్‌లో డచ్ వారు భారతీయుల్ని, చైనీయుల్ని కొంచెం అటు ఇటుగా ఇదే విధంగానే వాడుకున్నారు. ఆఫ్రికాలో బానిసలను కొనుగోలు చేయడానికి అవసరమైన 30-50 శాతం డబ్బు ఇండియా వస్త్రాల నుండి చేకూరింది. తుపాకి మందులో వాడే ప్రధాన రసాయనం, దానికి అయ్యే ఖర్చు కూడా బెంగాల్-బీహార్ నుండి వచ్చింది. అప్పటికి చక్కరే ప్రధాన వాణిజ్య సరుకు. అప్పటికింకా పారిశ్రామిక విప్లవం జరగలేదు. క్యాపిటలిజం అంటే మహా వికాసమని, వైజ్ఞానిక శాస్త్రమని, పారిశ్రామిక విప్లవమని, పాశ్చాత్య దేశాలు మనకు చరిత్ర చెబుతాయి. అదే నమ్మమంటారు. కానీ ఇది, రక్తం నుంచి, స్వేదం నుంచి చిప్పిల్లిన చరిత్ర. మార్క్స్ అన్నదదే.

# భూపతిపాలెంలో ఘనంగా వనమహోత్సవం

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

## మొక్కలు నాటిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**జగ్గంపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** గోకవరం మండలం భూపతిపాలెం గురుకుల పాఠశాల ఆవరణలో ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై మొక్కలు నాటి వనమహోత్సవం ప్రారంభించారు. ముందుగా పిల్లలందరితో నాయకులతో వనమహోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్, వంటశాలలు, పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మంగా ఈరోజు వనమహోత్సవం హరితాంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా ఈ కార్యక్రమం తీసుకున్నారని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ఈరోజు ఇక్కడ 150 కొబ్బరి మొక్కలు 50 రకాల వివిధ పళ్ళ మొక్కలు నాటడం జరుగుతుందని దీనిపై ఏపీవో శ్రద్ధ తీసుకుని ఐదు నెలల కాలం పరిరక్షించాలని కోరగా ఏపీవో అప్పలరాజు రెండు సంవత్సరాలు ఈ మొక్కల పరిరక్షణ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తీసుకుంటామని తెలియజేశారు. ప్రతి నాయకుడు, ప్రతి విద్యార్థి, ప్రతి ఒక్కరూ కూడా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని అందులో భాగంగా తమ ఇంటి వద్ద ప్రతి ఒక్కరు ఈరోజు మొక్క నాటి తనకు ఫోటో పెట్టాలని కోరారు. గురుకుల పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు అంచలంచెలుగా ఏర్పాటు చేసుకుంటూ వెళ్తానని విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదువుకుని మీ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, అడపా భరత్ బాబు, ఘూజింగం సత్తిబాబు, జడ్పిటిసి దాసరి రమేష్, దాసరి తమ్మన్న దొర, మంగ రౌతు రామకృష్ణ, స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు, వైస్ చైర్మన్ రాజీవ్, సర్పంచులు అడపా వెంకట్రావు, విడుదల అర్జున్ రావు, కమ్మెలవెంకటేశ్వరరావు, దాసరి సీతారామకృష్ణ, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎంఎస్ఓ, ఏపీవో పిఎస్ అప్పలరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, గురుకుల పాఠశాల విద్యా కమిటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వంగవీటి మోహన్ రంగ

# విగ్రహావిష్కరణ






**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజవర్గం ద్రాక్షారామ అన్నయ్యపేటలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా విగ్రహావిష్కరణ కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. వంగవీటి మోహన్ రంగా కుమారుడు వంగవీటి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ చేశారు. సభాధ్యక్షులుగా తోట త్రిమూర్తులు,ఈ కార్యక్రమానికి మంత్రి సుభాష్,అమలాపురం పార్లమెంట్ మెంబర్ గంటి హరీష్ మాధుర్,రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ ముఖ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా సేవలను కొనియాడారు ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రముఖులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెల్త్ వాయిస్

# ముక్కు దిబ్బడా..?



చలికాలంలో దగ్గు, జలుబుతో బాధపడటం సర్వసాధారణం. అయినప్పటికీ, దగ్గు, జలుబు చాలా సమస్యలను కలిగిస్తుంది. జలుబు కారణంగా ముక్కు మూసుకుపోతే.. శ్వాస తీసుకోవడం కూడా కష్టమవుతుంది. మూసుకుపోతే సరిగ్గా నిద్రపట్టదు. ఏ పనిపైనా ధ్యాస ఉండదు. అయితే ఈ 5 ఇంటి నివారణలను అనుసరించడం ద్వారా ముక్కు దిబ్బడ నుంచి తక్షణ ఉపశమనం పొందవచ్చు. అవేంటో చూద్దాం.

**వేడి నీటి ఆవిరి:** జలుబు కారణంగా ముక్కు పూర్తిగా మూసుకుపోయి శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా ఉంటే, వేడి నీటిని ఆవిరి పట్టడం వల్ల వెంటనే ఉపశమనం పొందుతుంది. దీని కోసం, ఒక పాత్రలో నీటిని వేడి చేసి, మీ ముఖాన్ని దానిపై ఉంచండి. ఆవిరిని పీల్చుకోండి. తలను కొంత గుడ్డతో కప్పండి. మీకు కావాలంటే, మీరు నీటిలో కొద్దిగా విక్స్ కూడా జోడించవచ్చు. ఇది మూసుకుపోయిన ముక్కు నుండి తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.


**కొబ్బరి నూనె వాడకం:** ముక్కు పూర్తిగా మూసుకుపోయినట్లయితే, మీరు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. ఒక చుక్క కొబ్బరి నూనెను మీ వేలికి తీసుకుని, ముక్కులోపలికి రాసుకుంటే వెంటనే ముక్కు తెరుచుకుంటుంది. ముక్కులో కొబ్బరి నూనెను అప్లై చేసిన తర్వాత, లోతైన శ్వాస తీసుకోండి. కొబ్బరి నూనె కాకుండా, మీరు బాదం నూనెను కూడా ఉపయోగించవచ్చు.

**కర్పూరం:** కర్పూరం వాసన బ్లాక్ అయిన ముక్కును తెరవడంలో కూడా ప్రభావవంతంగా ఉంటుంది. ముక్కు పూర్తిగా మూసుకుపోయినట్లయితే కర్పూరం వాసన ముక్కు తెరుచుకుంటుంది. కొబ్బరినూనెలో కర్పూరం కలిపి వాసన చూడొచ్చు. లవంగాల వాసన మూసుకుపోయిన ముక్కును క్లియర్ చేయడంలో కూడా సహాయపడుతుంది.

ఈ వ్యాయామం ముక్కును తెరవడంలో సహాయపడుతుంది:
మూసిపోయిన ముక్కు నుండి ఉపశమనం పొందడానికి మీరు కూడా ఈ చిన్న వ్యాయామం నుండి ప్రయోజనం పొందవచ్చు. ఇందుకోసం ముందుగా తలను వెనుకకు వంచి ముక్కును మూసుకుని కొద్దిసేపు శ్వాసను ఆపివేయాలి. తరువాత, మీ ముక్కు తెరిచి శ్వాస తీసుకోండి. ఇలా చేయడం వల్ల ముక్కు తెరుచుకుంటుంది. మీరు దీన్ని రెండు మూడు సార్లు చేయవచ్చు.

మీ ముక్కును గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోండి:
గోరువెచ్చని నీటితో శుభ్రం చేయడం ద్వారా మీ మూసుకుపోయిన ముక్కును కూడా తెరవవచ్చు. దీని కోసం, ముందుగా తలను వెనుకకు వంచి, డ్రాపర్ సహాయంతో కొన్ని చుక్కల గోరువెచ్చని నీటిని ముక్కులో వేయండి. కొంత సమయం తరువాత, మీ తలను నిఠారుగా చేసి, నీటిని తీసివేయండి. ఇది ముక్కు తెరవడానికి సహాయపడుతుంది.

# ప్రమాణాలు ఎలా ఉండాలి??



ఈ ప్రపంచంలో మనిషి ఒకానొక దశలో చేసే పని అన్వేషణ. అది తనను తాను అన్వేషించుకోవడం. తనలో ఉన్న ఆత్మస్వరూపం కోసం అన్వేషణ సాగించడం ఆ ప్రయాణంలో దేవుడిని, సిద్ధాంతాలను, ఎంతో మంది చెప్పిన విషయాలను తెలుసుకుంటూ, పోల్చుకుంటూ, పరిశోధించుకుంటూ, ప్రశ్నించుకుంటూ వెళ్తాడు. అలాంటి సత్యాన్వేషణలో శాస్త్రాలు కూడా బోలెడు ఉన్నాయి. ఎందరో ఆధ్యాత్మిక గురువులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. అది ఏ శాస్త్రానికి సంబంధించినదైనా ప్రమాణాలు పునాదిరాళ్ళలాంటివి. వేదాంతం ముఖ్యంగా ప్రమాణాలను ఆధారంగా చేసుకునే సిద్ధాంతాలను ప్రతిపాదించింది. ప్రమాణాలు అనేకం. అయితే అందులో ప్రత్యక్షం, అనుమానం, శబ్దం అనే మూడూ ముఖ్యం. ఈ మూడింటిని కాక కొన్ని ఇతర ప్రమాణాలను కూడా అద్వైతం ఆయా సందర్భాలలో అంగీకరించింది.

# గుమ్మడికాయ మసాలా!



కావలసిన పదార్థాలు: గుమ్మడికాయ ముక్కలు : ఒకటన్నర కప్పు, ఉల్లిపాయ ముక్కలు : అరకప్పు, పాలు : అరకప్పు, పచ్చిమిర్చి : 2, అల్లం వెల్లుల్లి పేస్ట్ : 1 చెంచా, గరం మసాలా : 1 చెంచా, జీలకర్ర : అరచెంచా, ఆవాలు : అరచెంచా, కారం : అరచెంచా, పసుపు : చిటికెడు, ఉప్పు : తగినంత, నూనె : సరిపడా, కరివేపాకు : 1 రెమ్మ,

తయారీ విధానం: స్టౌ మీద కడాయి పెట్టి నూనె వేయాలి. వేడెక్కాక కరివేపాకు, జీలకర్ర, ఆవాలు వేయాలి. చిటపటలాడాక ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు వేసి, ఉప్పు చల్లాలి. వేగిన తరువాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయే వరకూ వేయించాలి. తరువాత గుమ్మడికాయ ముక్కలు వేసి, పసుపు చల్లి మూత పెట్టాలి. ఓ అయిదు నిమిషాల పాటు మగ్గిన తరువాత పాలు పోసి కలిపి మళ్లీ మూత పెట్టేయాలి. గుమ్మడికాయ ముక్క మెత్తబడిన తరువాత కారం, గరం మసాలా పొడి వేసి మళ్లీ మూత పెట్టేయాలి. పాలు ఇగిరిపోయేవరకూ ఉడికించి దించేసుకోవాలి. ఇది అన్నంలోకే కాకుండా చపాతీ, రోటీల్లోకి కూడా బాగుంటుంది.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం/ ఆగస్టు/31/2024

www.viswamvoice.com




# కబ్జా కోరల్లో అల్లవరం హై స్కూల్ స్థలం ఆక్రమణ

## దారి మూసి వేసిన వ్యాపారస్తులు పట్టించుకోని అధికారులు



**అల్లవరం, విశ్వంవాయిస్ న్యూస్:**
అల్లవరం మండలం అల్లవరం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల కబ్జా కోరల్లో చిక్కుంకుంది. పాఠశాల ను కాపాడవలసిన అధికారులు కానీ ప్రజా ప్రతినిదులు కానీ పట్టించుకోక పోవడం తో ఆర్ అండ్ బి రోడ్డు నుండి హైస్కూల్ క్రీడా ప్రాంగణం లోకి వెళ్ళాయి స్థలం ఒక పక్క ఆక్రమణ కు గురు అయ్యింది ఆ స్థలం లో వ్యాపారస్థులు షాప్ లు పెట్టి వ్యాపారాలు కొనసాగిస్తున్నారు .పూర్తి వివరాలు ఈ విధం గా ఉన్నాయి .అల్లవరం హైస్కూల్ క్రీడా ప్రాంగణం స్థలం రీ సర్వే నంబర్ 563 సబ్ డివిజన్ లో ఎకరం పద్దెనిమిది సెంట్లు భూమి ఉంది .మండలానికి జూనియర్ కాలేజ్ సాంక్షన్ అయ్యింది జూనియర్ కాలేజ్ నిర్మాణానికి కోటి పద్దెనిమిది లక్షలు నాబార్డు నుండి నిధులు మంజూరు అయ్యాయి 2021 జులై నెలలో శంకుస్థాపన చేయడం జరిగింది.2024 మార్చ్ చివర నాటికి జూనియర్ కళాశాల బవన నిర్మాణానికి స్లాబ్ వేశారు. ఆర్ అండ్ బి రోడ్డు నుండి జూనియర్ కాలేజ్‌కి వెళ్ళే





స్థలం మూసివేతకు గురి అవ్వడం తో అధికారుల తీరు పై ప్రజలు ఆవేదన చెందుతున్నారు.ఇప్పటికైనా జిల్లా పరిషత్ హై స్కూల్ , జిల్లా పరిషత్ అధికారులు భూమి సర్వే చేసి సరిహద్దులు గుర్తించి ఆక్రమణకు గురి అయ్యిన దారి, స్థలాన్ని కాళి చేసి స్పందించి ప్రహరీ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు నయనాల వెంకటేశ్వరరావు నీ వివరణ కోరగా జిల్లా పరిషత్ కు కళాశాల స్థలం సర్వే చేయమని లిఖిత పూర్వకంగా జిల్లా పరిషత్ సీ ఈ ఓ కి ఫిర్యాదు చేస్తాను అని అన్నారు . జడ్పీటీసీ గౌతమి నీ వివరణ కోరగా జిల్లా పరిషత్ అధికారులు సర్వే చేసి నిర్ధారణ చేసి పాటశాల కు వెల్లె దారిని ఆక్రమణ లు లేకుండా చర్యలు చేపట్టాలని గౌతమి కోరారు.

### అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు స్వీకరించిన

# ఎస్. రాజశేఖర్ రావు



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ని మర్యాద పూర్వకంగా తూర్పుగోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్ రాజశేఖర్ రావు కలసి,మొక్కను అందించారు. 1989 బ్యాచ్ కు చెందిన ఎస్. రాజశేఖర్ రావు విజయవాడ సి.ఐ.డి( రీజనల్ ఆఫీస్) నందు విధులు నిర్వహిస్తూ, ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో బాగంగా తూర్పు గోదావరి జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్)గా రావడం జరిగింది.

### అంటు వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే పరిసరాలు

# పరిశుభ్రత అవసరం

**అంబేద్కర్ - 2, అన్నపూర్ణం పేట, జాంపేట తదితర ప్రాంతాల్లో ఫీవర్ సర్వే**

**అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
అంటు వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే పరిసరాలు పరిశుభ్రత చాలా అవసరం అని అంబేద్కర్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం అంబేద్కర్ నగర్ - 2 సచివాలయం 33, అన్నపూర్ణమ్మ పేట, జాంపేట - 1తదితర ప్రాంతాల్లో ఫీవర్ సర్వేలో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వర్షాకాలంలో పరిసర ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని కోరారు. జ్వరం ఇతర అంటు వ్యాధులు వచ్చిన వెంటనే డాక్టర్లు సంప్రదించి వైద్య సేవలు పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్. ఎం.పి.నాగ భవాని, జె. సత్యవేణి,పీ.కే కనకరత్నం,ఆశా వర్కర్లు ఆర్. పద్మ, ఈ. పాప, పి.శ్యామల, విజయలక్ష్మి, రమాదేవి, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

### మండపేట మున్సిపల్

# కౌన్సిల్ సమావేశం



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**
మండపేట పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 31 శనివారం నిర్వహిస్తున్నట్లు పురపాలక సంఘం చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం హాల్ లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. ఇటీవల వైసిపి కి చెందిన వైస్ చైర్మన్ పిల్లి గణేష్ తో బాటు కౌన్సిలర్ లు చిట్టురి సతీష్, మలసాని సీతా మహాలక్ష్మి లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీ ఫిరాయింపు పై వాడి వేడి చర్చ కు అవకాశం ఉంది. కాగా ఎన్నికల ముందే 11 వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబీ టిడిపి లో చేరారు. దీంతో కౌన్సిల్ లో టిడిపి బలం 11 కు చేరింది. చైర్ పర్సన్ తో సహా వైసిపి కి 19 మంది సభ్యులు బలం వుంది. వీరు కాక ఇద్దరు వైసిపి కో ఆప్షన్ సభ్యులు ఉన్నారు. కాగా గత కౌన్సిల్ లో వాయిదా వేసిన జనరిక్ మెడికల్ షాప్ కేటాయింపు అంశం ఈ సారి అజెండా లో తొలి అంశంగా పెట్టారు. ఈ అంశం ఆమోదం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు కు ప్రతిష్టాత్మకంగా మారింది. ఆస్తి పన్నులు డబ్లింగ్ అంశం, ఇతర అభివృద్ధి పనులు టెండర్‌లు అజెండాలో వున్నాయి.

### నియోజకవర్గంలో ట్రాన్స్ ఫార్మర్‌ల ఏర్పాటుకు

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :**
నియోజకవర్గంలో సుమారు 82 ట్రాన్ ఫార్మర్‌ల ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రాయవరం గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను శుక్రవారం వేగుళ్ళ జోగేశ్వరరావు ప్రారం భించారు. తొలుత రాయవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన వనం మనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతి థిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంత రం రాయవరం ఎస్.సి పేట, గ్రామ పంచాయితీ, మెయిన్ రోడ్ లలో ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ నియోజకవర్గంలో సుమారు 82 ట్రాన్ ఫార్మర్‌ల ఏర్పాటుకు అధికారులు చర్య ఓలు చేపట్టారన్నారు. రాయవరం గ్రామానికి ఐదు ట్రాన్స్ ఫార్మర్ లు అవ సరం కాగా ప్రస్తుతం మూడు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేశామని వెల్లడించారు. త్వరలో మరో రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రమాదభరి తంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లు తొలగించేం దుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు విద్యుత్ సమస్యలు ఏమున్నా అధికారులు లేదా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నౌడు వెంకటరమణ, ఎంపీడీవో కే నరేంద్ర రెడ్డి, గ్రామ సర్పంచ్



చంద్రమళ్ళ రామకృష్ణ, వార్డ్ మెంబర్ లంక చందు, ఎంపీటీసీ గంటి రోజా, రాయవరం టిడిపి సీనియర్ నాయకులు ఉండవిల్లి రాంబాబు, చల్లా సత్యనారాయణ, మల్లిపాల గోవిందు, మామిడాల వెంకన్నబాబు, గ్రామశాఖ అధ్యక్షులు వెలుగుబంట్ల గోపికృష్ణ, జనసేన నాయకులు దేవిశెట్టి కరుణ, బేరా దుర్గా ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, నల్లమిల్లి రాజేష్ రెడ్డి, వల్లూరు శ్రీనివాస్, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితర్లు పాల్గొన్నారు.

# మానవుని మనుగడకు ప్రాణవాయునందించే చెట్లను సంరక్షించుకుందాం

**పండుగల రాష్ట్రంలో పెద్ద ఎత్తున వనమహోత్సవానికి శ్రీకారం**

**సెప్టెంబరు 2న నదుల పరిరక్షణ లో భాగస్వామ్యం కావాలి.. పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత**

**మంత్రి కందుల దుర్గేష్,కలెక్టర్ పి.ప్రశాంతి**

**ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్లో వనమహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
పర్యావరణ పరిరక్షణకు, మానవుని మనుగడకు ప్రాణవాయువు నందించే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాసు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర రావు, అటవీ శాఖ అధికారి బి.నాగరాజు, ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకటలక్ష్మి, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.తొలుత వనమహోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టరు , ఎమ్మెల్యే లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'వృక్షో రక్షిత రక్షితః" అనే సంకల్ప దీక్షతో చెట్లను సంరక్షించడం వలన అవి మానవ మనుగడకు ప్రధానమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమం మన రాష్ట్రం అన్ని ప్రాంతాల్లో వేదికగా జరుపుకుంటున్నామన్నారు.పాఠశాలలో ఏకో క్లబ్స్ ను ప్రారంభించి మొక్కలు నాటడం, వాటి పరిరక్షణా బాధ్యతలను చేపట్టే విధంగా విద్యార్థుల కొరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మొక్కలు పెంచక పోవడం, వాటిని నరకడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం చూస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తూ పర్యావరణ సమతుల్యతను సంరక్షిద్దామన్నారు. సెప్టెంబరు 2 వ తేదిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా నదుల్లో చెత్త చెదారాన్ని తొలగించడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియ చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. నేడు మొక్కలు నాటి సంరక్షించడం వలన రాబోయే రోజుల్లో భవిష్యత్ తరాలు ఆక్సిజన్ తో పాటు వాటి యొక్క ఫలాలను కూడా అందించి పర్యావరణ పరిరక్షణ కు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. విద్యార్థులందరూ ఆ దిశగా మొక్కలు నాటే కార్యక్రమంలో, సంరక్షణ బాధ్యతలు చేపట్టి కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. పరిశ్రమలు ఏర్పాటుతో ద్వారా కార్బన్డయాక్సైడ్ వంటి వాయువును నియంత్రించి ఆక్సిజన్ అందించడంలో చెట్లు ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. సమాజ హితం కోరే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. మాతృభాషను కాపాడుకొని వ్యక్తిత్వ వికాసానికి దోహదపడదామన్నారు. ఇటీవలి కుమార దేవం గ్రామములో సినిమా చెట్టు కూలిపోవడంతో వాటి సంరక్షణ బాధ్యతను తీసుకున్న జిల్లా కలెక్టర్ అభినందనీయులని పేర్కొన్నారు. సామాజిక అటవీ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహాయ



సహకారాలు అందిస్తానని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నా మన్నారు. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని 60 రోజులు పాటు నిర్వహించుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఈ రోజుల్లో వీలున్న అన్ని ప్రదేశాలు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. నాటిన ప్రతీ మొక్కల్ని బ్రతికించడానికి అవసరమైన ట్రీ గార్డ్, నీటి సౌకర్యం వంటి జాగ్రత్తలను తీసుకోవడం జరుగు తుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆదేశాల మేరకు కొన్ని ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలు, ప్రభుత్వ ఖాళీ స్థలాల్లోనూ, పరిశ్రమల్లోనూ, రహదారి వెంబడి అవెన్యూ ప్లాంటేషన్ ద్వారా మొక్కలు నాటి వాటి సంరక్షించే కార్యక్రమాలను చేపడతామన్నారు. చెట్లు ద్వారానే ఆక్సిజన్ లభ్యమవుతుందని , కోవిడ్ వంటి సమయంలో ఆక్సిజన్ అందుబాటు లేక ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొనవలసి వచ్చిందో మనందరికీ తెలుసు అన్నారు. స్వచ్ఛ ఆక్సిజన్ కోసం ఢిల్లీలో ఆక్సిజన్ చాంబర్స్ వచ్చాయన్నారు. పొల్యూషన్ లేని ఆక్సిజన్ ను ఆస్వాదించే దిశగా మొక్కలు నాటడం ద్వారా సాకారం చేసుకోవాలన్నారు. గతంలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే 45 డిగ్రీల టెంపరేచర్ నమోదు చూసేవారమని, నేడు ఆ టెంపరేచర్ రాజమండ్రి వంటి ప్రాంతాల్లో కూడా మనం చూస్తున్నామన్నారు. దీనికి కారణం చెట్లు లేకపోవడమే అని మనం గుర్తించాలన్నారు. ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతతో మొక్కలు



నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం మన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, వనం మనం ను మాటలు కాదు చేతల్లో చూపించాల్సి అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. నేడు మొక్కలు నరికివెయ్యడం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంకు ప్రధాన కారణం అన్నారు. మన బాధ్యత గా ఇంటికో మొక్క నాటడం లో అందరం సమిష్టిగా అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. రాజమండ్రి సీటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించడం ముఖ్యం అన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో ప్రతీ ఒక్కరూ మొక్కని నాటి అభిమానాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, ఊరంతా వనం ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం అనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు నేడూ వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నా మని పేర్కొన్నారు. ఈ ఏడాది 15 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. 230 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ జిల్లా అధికారి బి నాగరాజు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దాస్. కె. రామచంద్రరావు ,ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకట లక్ష్మి, ఆర్డీఓ కే ఎల్ శివ జ్యోతి, ఐకాన్ రోటరీ క్లబ్ ప్రతినిధి తీగల రాజా,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి రెండేసి మొక్కల ను అందచేసి వాటి పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.

## సారా బట్టిపై పోలీసులు దాడి



**జగ్గంపేట, విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిసాల గ్రామ శివారున అక్రమంగా నిర్వహిస్తున్న సారాబట్టిపై జగ్గంపేట పోలీసులు దాడులు నిర్వహించారు. మల్లిశాల గ్రామ శివారున సారా తయారు చేస్తున్నట్లు జగ్గంపేట ఎస్సై రఘునాధరావుకు వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సారా బట్టి తో పాటు సారా కాసేందుకు నిలవ ఉంచిన 600 లీటర్ల బెల్లపుఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. సారా తయారీకి పాల్పడుతున్న చీకట్ల త్రిమూర్తులు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి 20 లీటర్ల సారాను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్సై తెలియజేశారు.

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో

## సైనికుల వలె ప్రతి కార్యకర్త పని చేయాలి



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** బిజెపి కేంద్ర కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ రెండవ తారీకు నుండి జరగబోయే సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రతి కార్యకర్త ఒక సైనికుల వలే చురుకుగా పాల్గొని తమకు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని మండల అధ్యక్షులు డి వి ఎస్ ఎస్ రమణారెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. శనివారం ఆయన స్వగృహంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కట్టం మత్తయ్య, వెంకన్న, బొజ్జమ్మ, జయ, మడివి, నాగేశ్వర రావు,కట్టెబోయిన. కృష్ణ, శ్యామల, లక్ష్మణ్ రావు, జోగారావు, మూట మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

### వన మహోత్సవంలో పాల్గొన్న

## ఎన్డీయే పార్టీల నాయకులు



**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** శుక్రవారం చింతూరులో జరిగిన వనమహోత్సవం కార్యక్రమంలో ఎన్డీయే పార్టీల నాయకులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి, గడ్డం సురేష్ కుమార్, ఆకోజు నుకాచారి, పసుపులేటి సాల్మన్ రాజు,ఓ. నరసింహారావు,భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డివి ఎస్-ఎస్ రమణారెడ్డి ,జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు, కుంజా బాలకృష్ణ ఫారెస్ట్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండపేటలో వచ్చే నెల 3 న జాబ్ మేళా...

**మండపేట, టౌన్ న్యూస్:** మండపేట డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 3న జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో మండపేట నియోజవర్గంలోని మారేడుబాక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో సెప్టెంబర్ 3న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అధికారి పిలోకమాన్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అధికారి పి లోకమాన్ మాట్లాడుతూ జాబ్ మేళాలో దాదాపు మూడు కంపెనీలలో సుమారు 410 పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలని కోరారు. ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ బి.టెక్ ఫార్మసీ పీజీ విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. వివరాలకు వినోద్ 8099183854, రాజేంద్ర 824 7645389, రాజకుమార్ 8121838392 లను సంప్రదించాలని ఆయన కోరారు.




### గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్ది

## ప్రజలను కరెంటు కష్టాల నుంచి బయట పడేయాలి

**జగన్మోహన్‌రెడ్డి తప్పిదాలు ప్రజలకు కరెంటు కష్టాలు లక్ష కోట్ల భారం ప్రజలపైనే**



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాల కారణంగా రాష్ట్రంలో సౌర విద్యుత్ కొనుగోలుకు సంబంధించి లక్ష కోట్లు భారం పడే విధంగా ప్రజలు కట్టే విధంగా నిర్ణయాలు చేసింది.రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో జగన్మోహన్ రెడ్డి విద్యుత్ రంగంపై తీసుకొన్న నిర్ణయాల పర్యవసనాలు రాష్ట్ర ప్రజలు ఈ ఏడాది నుంచే చవి చూడబోతున్నారు. ఒకటి రెండేళ్లు కాదు పదేళ్ళు కాదు ఏకంగా పాతికేళ్ల భారం ప్రజలపై గత ప్రభుత్వం మోపింది.ఏటా 7000 మెగావాట్ల విద్యుత్ కొనడానికి సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర డిస్కంలు,రాష్ట్ర ప్రభుత్వం 2021లో త్రైపాక్షిక విద్యుత్ కొనుగోలు ఒప్పందం కుదుర్చుకున్నాయి.యూనిట్ 2.49 రూపాయలు చొప్పున అతి చౌక ఒప్పందం చేసుకున్నామని నాడు గొప్పలు చెప్పారు.సెకితో యూనిట్ 2.49 రూపాయలు చొప్పున ఒప్పందం చేసుకున్న కొద్ది నెలలకే గుజరాత్ వంటి రాష్ట్రాలు 1.99 చొప్పున కొనేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. ట్రాన్సిషన్ చార్జీలు ఉండవని జగన్మోహన్ రెడ్డి చెప్పిన మాట పచ్చి అబద్ధమని తేలిపోయింది. సెకితో ఒప్పందం వలన యూనిట్ 2.49 తో పాటు అదనంగా 80 పైసలు వీలింగ్ చార్జీలు కలుపుకుంటే రూ.3.59 చేరుతుంది,ఈ విధంగా ఏటా రూ.4350 కోట్లు విద్యుత్ రంగంపై భారం పడుతుందని గత నెలలో విద్యుత్ రంగంపై సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్వేతపత్రంలో పేర్కొన్నారు. మొత్తంగా ఒప్పందం కుదుర్చుకున్న 25 సంవత్సరాలకు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం లక్ష కోట్లకు పైగా చేరుతుంది.ఇది కాకుండా 5,287 మెగావాట్ల పవన విద్యుత్,12,075 మెగావాట్ల సౌర విద్యుత్,17,859 మెగావాట్ల పంపు స్టోరేజ్ జల విద్యుత్ ఉత్పత్తి జగన్మోహన్ రెడ్డి తన అస్మదీయులకు అప్పగించడం ప్రజలకు కరెంటు కష్టాలు తెచ్చి పెట్టింది. గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తుత ప్రభుత్వం సరిదిద్ది ప్రజలను కరెంటు కష్టాల నుంచి బయటపడేయాలని కోరుతున్నాం.అని తెలుగుదేశం జిల్లా అధికార ప్రతినిధి ముత్యాల బాబ్జి తెలియజేశారు.

### ఇంజనీరింగ్ కళాశాల

## గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్‌లో హిడెన్ కెమెరాలు

- ఈ సంఘటనపై చర్యలు తీసుకోవాలి
- కెమెరాలను పెట్టిన విషయం యాజమాన్యం తెలిసినా చర్యలు శూన్యం
- కెమెరాలు అమర్చిన దోషులను కఠినంగా శిక్షించాలి
- ఎస్.కిరణ్ కుమార్ డిమాండ్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్స్ లో హిడెన్ కెమెరాలు బయట పడ్డాయి.సదరు కాలేజీలో చదువుతున్న విద్యార్థులే సీనియర్స్ కొంతమంది సహాయంతో గర్ల్స్ హాస్టల్ వాష్ రూమ్స్‌లో కెమెరాలను అమర్చినట్టు విషయం వెలుగులోనికి వచ్చింది. ఈ విషయం యాజమాన్యానికి వారం రోజుల క్రితమే విద్యార్థునులు తెలియజేసినప్పటికీ యాజమాన్యం ఈ సంఘటన పైన ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పటికీ పోలీస్ కంప్లైంట్ కానీ సదరు వ్యక్తుల మీద ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం అనేది ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది. దీనిలో కేవలం సీనియర్ విద్యార్థుల ప్రమేయమే ఉందా లేదా యాజమాన్యం, అక్కడ పనిచేసే వ్యక్తుల యొక్క ప్రమేయం ఉందా అనే విషయానికి సంబంధించి సమగ్ర విచారణ జరిపించాలి. ఈ సంఘటన పౌర సమాజాన్ని దిగ్భ్రాంతికి గురి చేసే విధంగాను, అత్యంత పతనమైన దిగుజారుడు సామాజిక పరిస్థితులకు నిదర్శనంగా ఉంది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. కాబట్టి ప్రభుత్వం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యంపై తగిన చర్యలు చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, స్త్రీ లను ఆటవస్తువుగా చూసే వాతావరణం ఏర్పాడడానికి కారణమవుతున్న పోర్నోగ్రఫీ, డ్రగ్స్, ఆల్కహాల్ ను పూర్తిస్థాయిలో బ్యాన్ చేయాలని, సెన్సార్ బోర్డు ఆధారంగా స్త్రీ ను సినిమాలలోను, సీరియస్స్ లోను అసభ్యంగా చూపించే చర్యలకు అనుమతులు ఇస్తున్న ప్రభుత్వం వైఖరిని మార్చుకోవాలని, విద్యార్థులకు భద్రతను కల్పించాలని, పిడిఎస్ యు రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేస్తుంది.

## విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

**ఎమ్మెల్యే వేగుళ్ళ..**



**రాయవరం న్యూస్:** విద్యుత్ సమస్యలు లేని నియోజకవర్గంగా మండపేట ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశర్వరావు పేర్కొన్నారు. రాయవరం లో కొత్తగా ఏర్పాటు చేసిన మూడు కొత్త ట్రాన్స్ ఫార్మర్‌లను శుక్రవారం వేగుళ్ళ జోగేశర్వరావు ప్రారంభించారు. తొలుత రాయవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వనం మనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం రాయవరం ఎస్.సి పేట, గ్రామ పంచాయితీ, మెయిన్ రోడ్ లలో ఏర్పాటు చేసిన కొత్త ట్రాన్స్ ఫార్మర్ లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు 82 ట్రాన్‌ఫార్మర్‌ల ఏర్పాటుకు అధికారులు చర్యలు చేపట్టారన్నారు. రాయవరం గ్రామానికి ఐదు ట్రాన్స్ ఫార్మర్ లు అవసరం కాగా ప్రస్తుతం మూడు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటుచేశామని వెల్లడించారు. త్వరలో మరో రెండు ట్రాన్స్ ఫార్మర్ లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రమాదభరితంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్ లు తొలగించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రజలు విద్యుత్ సమస్యలు ఏమున్నా అధికారులు లేదా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో చల్లా సత్యనారాయణ, మల్లి పాల గోవిందు, మామిడాల వెంకన్నబాబు, చంద్ర మల్ల చందు, గ్రామశాఖ అధ్యక్షులు వెలుగుబంట్ల గోపికృష్ణ, జనసేన నాయకలు దేవిశెట్టి కరుణ, బేరా దుర్గా ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, నల్లమిల్లి రాజేష్ రెడ్డి, వల్లూరు శ్రీనివాస్, తదితర్లు పాల్గొన్నారు.

### రహస్య కెమెరాలతో

## విద్యార్థినుల జీవితాలతో ఆడలాడడం దారుణం

- గుడ్లవల్లేరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి...
- బాధ్యులపై చర్యలు తీసుకోండి.
- వైస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా ..



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూమ్‌లో రహస్య కెమెరా ఘటనపై వైస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా స్పందిస్తూ, వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ సంఘటనపై పూర్తి స్థాయి విచారణ జరపాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూముల్లో కెమెరాలు పెట్టినట్టు విద్యార్థినులు గుర్తించి ఫిర్యాదు చేసినా కాలేజీ యాజమాన్యం సకాలంలో స్పందించ కపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు.ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించకపోవడాన్ని ప్రభుత్వ ఘోర వైఫల్యంగా ఆయన ఆరోపించారు. ఈ సంఘటన విషయంలో మా మీద రివర్స్ కేసులు ఎందుకు పెడతారు? మేమేం చేశాం.న్యాయం కోరడమే నేరమా?'అని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన చెందడం చూస్తుంటే అసలు ఈ ప్రభుత్వ ధోరణి ఏమిటో అర్థం కావడం లేదని ఆయన వాపోయారు. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, విద్యార్థుల మాన, ప్రాణాలను కాపాడాలని ఎవరైతే ఈ ఘటనకి బాధ్యులు అయిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు.

### వృత్తి విద్యతో ఉపాధి...

## తాపేశ్వరంలో శిక్షణ...






**మండపేట న్యూస్ :** వృత్తి విద్యతో ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని యన్ ఆర్ ఇన్ఫోవిజన్ మాస్టర్ ట్రైనర్ యన్.అరుణ్ రాహుల్ కుమార్ పేర్కొన్నారు. మండపేట మండలం తాపేశ్వరం గ్రామంలో పోలిశెట్టి సత్తిరాజు భూషణం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు వృత్తి విద్య ప్రాముఖ్యత తెలిపే కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. హైస్కూల్ కి యన్ ఆర్ ఇన్ఫోవిజన్' లో మాస్టర్ ట్రైనర్ గా పనిచేస్తున్న యన్.అరుణ్ రాహుల్ కుమార్ గెస్ట్ లెక్చరర్ గా విచ్చేసారు. ఇందులో భాగంగా 9, 10వ తరగతి విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వృత్తి విద్య కోర్స్ ప్రాముఖ్యత వివరించారు. కోర్సు ఉపయోగాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్జక్ట్ పై స్పెషల్ క్లాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ట్రైనర్ వైఎస్ రాజు, హెచ్ ఎం టివి. సురేంద్ర చౌదరి, పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై ఉచిత వైద్య శిబిరం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక గాంధీపురం 1 సచివాలయంలో శుక్రవారం సీజనల్ వ్యాధుల పై ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో కంబాలపేట యూపీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ మల్లాది కృష్ణ అనూహ్య పాల్గొని వైద్య సేవలందించారు.ఉచితంగా మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎమ్ లు కరుణ శ్రీ, సంధ్య, ఆశావాలంటీర్స్ హవీల కుమారి, మహారాణి, పార్వతి, నీరజ తదితరులు సహకరించారు.

### విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో

## సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**పి.గన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పి. గన్నవరం మండలం పోతవరంప్రబల దిబ్బఅభయాంజనేయ స్వామి గుడి ఆవరణలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహిళలచే సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు ఏ సుబ్రహ్మణ్యం, శ్యామల శ్రీదేవి, ఉమాశంకరి.విశ్వహిందూ పరిషత్, మండల అధ్యక్షులు ప్రముఖ్.మేడిద పరంధామయ్య. రామకృష్ణ. శ్రీనివాసరావు లావరాజు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వాగ్దేవి ఆల్ఫా లియో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

## వన మహోత్సవం కార్యక్రమం



**అమలాపురం రూరల్ -విశ్వం వాయిస్:** వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అమలాపురం శ్రీ వాగ్దేవి ఆల్ఫా లియో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ ప్రెసిడెంట్ లియో లయన్ జంపన శ్రీ సౌమ్య ఆధ్వర్యంలో శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు మొక్కలు నాటడం జరిగింది .ఈ కార్యక్రమంలో లియో క్లబ్ కార్యదర్శి లియో లయన్ సాయి ప్రవీణ్య,లియో క్లబ్ కోశాధికారి లియో లయన్ జంపన సిద్ధార్థ వర్మ, లియో క్లబ్ మెంబర్స్, శ్రీ వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం డైరెక్టర్ బుజ్జి ప్రిన్సిపల్ శ్రీరామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

వన మహోత్సవం కార్యక్రమంలో చింతూరు డి ఎఫ్ ఓ బబిత.

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్డీయే నాయకులు

విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ పోటీల నిర్వహణ.





**చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్:** వన మహోత్సవ కార్యక్రమం సంద ర్భంగా ఈరోజు చింతూరు రేంజ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వన మహో త్సవ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ అటవీ శాఖ అధికారిని బాబిత చింతూరు ఎంపిపి శ్రీమతి అమల, టీడీపీ మండలధ్యక్షులు చిన్నా రెడ్డి, జనసేన నాయకులు మడివి రాజు, బీజేపీ మండల అధ్యక్షులు రమణారెడ్డి, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు సాల్మన్ రాజు, మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ బాలకృష్ణ ,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు చింతూరు రేంజి సిబ్బందితో వన మహోత్సవ కార్యక్ర మం చేపట్టడం జరిగినది. ర్యాలీ నిర్వహించి పాఠశాల ఆవరణలో 25 మొక్కలు నాటడం జరిగింది. తర్వాత వన మహోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న అందరి చేత ప్రతిజ్ఞ చేయించటం, తరువాత వనమహో త్సవ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ ల మీద పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ బహుమతి ద్వితీయ మరియు కన్సోలేషన్ బహుమతులను అం దించడం జరిగింది.

# దుర్గాడ కృష్ణునికి జ్యోతుల విరాళం రూ.2,000



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామం కృష్ణాల యం వద్ద శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అనంతరం శుక్రవారం నిర్వహించిన మహా అన్నసంతర్పణ కార్యక్రమా నికి రూ. 2,000 లను కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాస్ తన వంతు విరాళంగా అందించారు. కృష్ణాష్టమి వేడుకల ముగింపు కార్యక్రమానికి దుర్గాడ శ్రీకృష్ణ ఆల యం కమిటీ పెద్దలు ఆహ్వానం మేరకు జ్యోతుల శ్రీనివాసు హాజరు అయ్యారు. ఆలయ శ్రీకృష్ణుని దర్శనం చేసు కున్న శ్రీనివాస్ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ఆహారం పదార్థాలను వడ్డించారు. అనంతరం స్వామి అన్న ప్రసాదాలను స్వీకరించారు, కృష్ణాలయ కమిటి వారు ఏర్పాటు చేసిన మహాన్నదాన కార్యక్ర మానికి రూ. 2,000లను విరాళంగా ఆలయ కమిటి పెద్దలకు జ్యోతుల శ్రీనివాసు అందిం చారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల శ్రీనివాసు వెంట కొమ్మూరి కృష్ణ, రావుల తాతారావు, కందా శ్రీనివాస్, మేడిబోయిన శ్రీను, మొగిలి శ్రీను, మేడిబోయిన వెంకటేశ్వ రరావు, కాపారపు మల్లయ్య, అయినవిల్లి రాజు, సఖినాల లచ్చబాబు, తోగర స్వామి, కృష్ణాలయ కమిటి సభ్యులు ఉన్నారు.

## హరితాంధ్రవైపు అడుగులు వేద్దాం..

# మొక్కలు నాటుదాం: బత్తుల

**కోరుకొండ, విశ్వం వాయస్ న్యూస్:** మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు బాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మనందరం హరి తాంధ్ర వైపు అడుగులు వేస్తూ ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం రాజానగరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో హరి తాంధ్ర వైపు అడుగులు వేద్దాం ప్రతి ఒక్కరు మొక్క నాటుదాం కార్యక్రమంలో భాగంగా వివిధ ఫల,పుష్ప మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు మానవజాతి మనుగడకు ఎంతగానో దోహద పడతాయని, వాతావరణలో సమతుల్యతకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాల భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. ఈ సందర్భంగా జాతిపిత



మహాత్మా గాంధీ విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తం దానం చేయండి..

# ప్రాణదాతలు కండి: బత్తుల

**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** అనునిత్యం జరుగుతున్న ప్రమాదాలలో సకాలంలో రక్తం అందక అనేకమంది కళ్ళెదుటే ప్రా ణాలు కోల్పోవడం బాధాకరమని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. శనివారం జనసేన పార్టీ అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మ దినాన్ని పురస్కరించుకొని రాజానగరం కన్వర్ష న్ హాల్లో మెగా రక్తదాన



శిబిరాన్ని నిర్వహిస్తు న్నట్లు ఆయన తెలిపారు. అదే విధంగా రాజానగరం నియోజ కవర్గంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. రక్తదాన శిబిరానికి ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి రక్తదానం చేసి, పలువురుకు ప్రాణదాతలు కావాలన్నారు.

# పింఛన్లు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి

ఎంపిడిఓ కృష్ణ మోహన్

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రభుత్వ ఆదేశాల మేరకు అల్లవరం మండలం లోని 23 సచివాలయం ల పరిధిలో సెప్టెంబర్ నెల పింఛన్లు ఆగస్టు 31 శనివారం ఉదయం నుండే పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది. ఈ నెల 9418 పింఛన్లు కు 39102500 రూపాయలు విడుదల చేయగా మొత్తం సొమ్ము శుక్రవారం నాడు బ్యాంక్ నుండి డ్రా చేసి శనివారం ఇంటింటికీ పంపిణీ నిమిత్తం 186 మంది సచివాలయం, పంచాయతీ సిబ్బందికి ఆయా కార్యదర్శుల ద్వారా అంద చేయడం జరిగిందని వీరంతా



శనివారం ఉదయం వారి కి కేటాయించిన క్లస్టర్‌లో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు నేరుగా ఇంటి వద్దే అందించాలని, మొదటి రోజే 99 శాతం పంపిణీ పూర్తి చేయడానికి కృషి చేయాలని ఆదేశించడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు.

## డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ (డిఎల్ఎస్ఏ) సభ్యునిగా

# గొట్టిముక్కల అనంతరావు నియామకం

- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- పలువురు న్యాయవాదులు, ప్రభుత్వఅధికారులు అభినందనలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యునిగా గొట్టిముక్కల అనంత రావు నియమితులయ్యారు. ఆంధ్ర ప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం ప్రధా న న్యాయమూర్తి వారి సంప్రదింపు లతో రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.805 ద్వారా నియామక ఉత్త ర్వులు జారీ చేశారు. రెండు సంవత్సరాల పాటు ఈ పదవిలో కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. అనంతరావు మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ప్రతీ ఒక్కరు తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చున్నారు. డిఎల్ఎస్ఏ ద్వారా నిరు పేదలకు ఉచిత న్యాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భం గా అనంతరావును పలువురు న్యాయవాదులు, ప్రభుత్వ అధికారులు అభినందించారు.

## భావితరాలకు బాసట...

# పర్యావరణ పరిరక్షణ

గ్రీన్ క్లబ్ ఆద్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం..



**మండపేట టౌన్ న్యూస్:** భవిష్యత్తు బాగుండటంతోపాటు భావితరాల వారికి సమతుల్యతతో కూడిన పర్యావరణాన్ని అందించడానికి మొక్కలు నాటి పెంచడమే ఏకైక మార్గం అని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట పట్టణం లో శ్రీ వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో మండపేట గ్రీన్ క్లబ్ సభ్యులు భీమరాజు ఆధ్వర్యంలో శు క్రవారం జరిగిన వనం మనం కార్యక్రమంలో ఆయన పాల్గొని, మొక్కలు నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యావరణ పరిరక్షణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని వివరించా రు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటి సంరక్షించే భాద్యతను ప్రతీ ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా వాతావరణాన్ని కలుషితం కాకుండా చూసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం కమిషనర్ బి రాము, డి ఇ శ్రీనివాస్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, 3వ వార్డు కౌనిలర్ యరమాటి గంగరాజు, 6వ వార్డు కౌనిలర్ కాశిన కాశీ విశ్వనాథం, 11వ వార్డు కౌనిలర్ కొవ్వాడ బేబి అప్పన్నబాబు, 13వ వార్డు కౌన్సిలర్ పిల్లి గణేశ్వరరావు, 2వ వార్డు కౌనిలర్ చిట్టూరి సతీష్, గుండు తాతరాజు, వల్లూరి ఇందిరా రాణి, వల్లూరి దొరక య్య, చింతలపూడి సత్తిబాబు, శెట్టి రవి, స్కూల్ సిబ్బంది, తదితర్లు పాల్గొన్నారు.

## వికలాంగులకు రోబోటిక్ లెగ్స్,

# చేతులు ఉచితంగా అందిస్తాం

*దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్, సుదిక్షన్ ఫౌండేషన్*
*సంయుక్త ఆధ్వర్యంలో విశిష్ట సేవలు*
*కావలసినవారు ఈ నంబర్‌కు*
*9391089381 సంప్రదించండి*
*ప్రయాణ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేసిన*
*దాతలకు ధన్యవాదాలు*



**కొవ్వూరు, విశ్వం వాయిస్ న్యూస్:** దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో సుదిక్షన్ ఫౌండేషన్ సహకారంతో నెల్లూరు ప్రాంతానికి చెందిన వికలంగురాలు 10వ తరగతి చదువుతున్న ప్రన్విక సిస్టర్ కు విజయవాడలో 1,70,000 రూపాయలు విలువ చేసే రోబోటిక్ కాలు ఉచితంగా ఏర్పాటు చేయించడం జరిగింది. ప్రయాణ ఖర్చులు నిమిత్తము డాక్టర్ మూర్తి, మంగన్న సర్జికల్ అండ్ మెటర్నరీ నర్సింగ్ హోమ్ హాస్పిటల్, తాళ్లపూడి వారు 4000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కాళ్ళు, చేతులు లేని 25 సంవత్స రాలలోపు వికలాంగుల ఉంటూ చదువుకుంటున్నవారికి రోబోటిక్ లెగ్స్, ఉచితంగా ఇప్పించబడును కావాల్సిన వారు మమ్ములను ఈ ఫోన్ నంబర్ ద్వారా 9391089381 సంప్రదించండి.

## ఎంపీపీ పాఠశాలలో

# వన మహోత్సవ కార్యక్రమం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామంలో ఎంపీపీ పాఠశా లలో రిటైర్డ్ ఫారెస్ట్ రేంజర్ మూడు జిల్లాల బయోడైవర్సిటీ రీజనల్ కోఆర్డినేటర్ ప్రసాద్ మరియు సినీ డైరెక్టర్ మరియు నటుడు యనమదల కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. మానవుని మనుగడకు ఉపయోగపడే చెట్లు ప్రాముఖ్యమైనవని తెలియజేస్తూ మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మనమందరం హరితాంధ్ర వైపు అడుగులు వేస్తూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పెంచేలా ప్రోత్సహిస్తూ ఈ వనమహోత్స వంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, రీజనల్ కోఆర్డినేటర్ కోరారు. సొంత గ్రామం లో పెద్దలు, స్నేహితుల మధ్య ఈ కార్యక్రమంలో పాల్గొనడం నాకు చాలా ఆనందంగా ఉందని కాశి విశ్వనాథ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూలు ఉపా ధ్యాయులు మూషా మహమ్మద్, బయోడై వర్సిటీ కోఆర్డినేటర్ ప్రసాద్(ఫారెస్ట్ రేంజర్ రిటైర్డ్) ప్రసాద్, మండ రాంబాబు, చెరుకూరి వీర్రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ పోసిగిరి ,యన మదల కాశీ విశ్వనాథ్, వేములపల్లి గంగ రాజు, యనమదల కిట్టు, నల్లూరి హరిబాబు, పెందుర్తి శేఖర్, మెల్లిమి బుల్లి వెంకయ్య, స్కూల్ సిబ్బంది శిరీష, పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే

# దాడులు, అత్యాచారాలు పెరిగిపోయాయి..

నిందితులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి

ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్



**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో బాలికల టాయిలెట్స్‌లో సీసీ కెమెరాలు పెట్టి చిత్రీకరించడం దుర్మార్గమైన చర్యని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు . తక్షణమే బాలికలకు రక్షణ కల్పించి నింది తుడు అతడికి సహకరించిన వారిని ఎంతటి వారైనా సరే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాను అని అన్నారు . కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విచ్చలవిడిగా బాలికల మీద విద్యార్థుల మీద అనేకమైన దాడులు అత్యా చారాలు పెరిగిపోయాయని ఇన్ని దాడులు అత్యాచారాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు పట్టించుకోవట్లేదని చాలా దుర్మార్గమైన చర్యని ఖండిస్తున్నా మని అన్నారు. గుడ్ల వల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘట నను రాజకీ య ప్రాదబలంతో పక్కదోవ పట్టించేటట్లు పోలీసులు వ్యవహరి స్తున్నారని ఇది సరికాదని నిష్పక్ష పాతంగా వ్యవహరించాలని సూచించారు. జరుగుతున్న దుర్మార్గమైన చర్య పది రోజుల క్రితం తెలిసిన ప్పటికీ యజమాన్యం పట్టించు కోకపోవడం దుర్మార్గమని యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంత జరుగు తున్నప్పటికీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు మెదపక పోవటం విడ్డూరంగా ఉందని తక్షణమే పవన్ కళ్యాణ్ స్పందించాలని ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ అన్నారు.

## సోషల్ మీడియా వేదిక అనేకమంది

# అమ్మాయిలను వలలో వేసుకోవడానికి పన్నాగాలు

అమ్మాయిలు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్





**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్:** రావులపాలెం, ఆలమూరు, చదువుకునే అమ్మాయిలు సెల్ ఫోన్‌లకు వీలైనంత దూరంగా ఉండాలని, ముఖ్యంగా సోషల్ మీడియాలో అనేకమంది మోసగాళ్లు ఉన్నా రని గుర్తించాలని రావులపాలెం సిఐ సిహెచ్. విద్యాసాగర్ సూచించారు. ఆలమూరు మండలం చెముడులంక శ్రీ షిర్డీ సాయి విద్యాసంస్థల బాలికలతో శుక్రవారం ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ విద్యాసంస్థల అధినేత ఉమారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సులో సిఐ మాట్లాడుతూ సోషల్ మీడియా వేదిక అనేకమంది అమ్మాయిలను వలలో వేసుకోవ డానికి పన్నాగాలు పన్నుతున్నారన్నారు. అటువంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలంటే ఈ సెల్ ఫోన్ లను వాడకుండా ఉండాలన్నారు. అలాగే గుడ్ టచ్– బ్యాడ్ టచ్ లపై అవగాహన కల్పించారు. అంతేగాక జాతీయ రహదారిని ఆనుకుని ఉన్నందున ఈ పాఠశాల విద్యార్థులు రాకపోకలపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై విద్యాసాగర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు ఎస్సై అశోక్,ఏఎస్ఐ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం కత్తిపూడిలో గురువారం రాత్రి ప్రమా దవశాత్తూ జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడైన మచ్చా ఈశ్వర్ (16) అక్కడి కక్కడే మరణించాడు. కత్తిపూ డి గ్రామానికి చెందిన మచ్చా గంగ రాజు కుమారుడు ఈశ్వర్ నెల్లిపూడి నుంచి తన స్వగ్రామం కత్తిపూడికి ద్విచక్ర వాహనంపై వస్తూ కత్తిపూడిలోని సాయి ప్రియా గుత్త దుకాణం ముందుకు రాత్రి 8.10 గంటలకు చేరుకోగానే అదే సమయంలో కత్తిపూడి నుంచి నెల్లిపూడి వైపు ఎదురుగా లారీ వెళుతుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘోరంలో ఈశ్వర్ తల రోడ్డుకు బలంగా ఢీకొని తీవ్ర రక్త స్రావం జరిగి, అతనికి సహాయం అందే లోపునే నిమిషాల వ్యవధిలోనే ప్రమా ద ఘటన ప్రాంతంలోనే అక్కడికక్కడే మరణించాడు. ఇంటర్మీడి యట్ చదువుతూ, కుటుంబ పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటున్న తన పెద్ద కుమారుడు ఈశ్వర్ హఠాన్మరణం తమ కుటుం బానికి తీరని లోటని కుటుంబీకులు దు క్కించారు. హారన్ కొట్ట కుండా ఎదురుగా అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చిన ఎపి 16 టిబి 901 లారీ ఢీ కొనడంతోనే తన కుమారుడు అకాల మరణం పాలయ్యాడని మృతుని తండ్రి గంగరాజు అన్నవరం పోలీస్ స్టేషనులో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ కిశోర్ మీడియాకు తెలిపారు.

## రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి విజిలెన్స్ కమిటీలు వినియోగదారుల సంస్థల సభ్యులను వెంటనే నియమించాలి



కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: కొత్త పేట ఆర్ డి వో శ్రీ సత్య నారాయణ ని మర్యాద పూర్వకంగా కలిసి రాష్ట్ర స్థాయి జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీలు వినియోగదారుల సంస్థల సభ్యులను వెంటనే నియమించమని కోరుతూ విన్నవించుకున్నా కోనసీమ పరిరక్షణ కమిటీ కోకో ఫెడ్ చైర్ పర్సన్ అరిగెల బలరామ మూర్తి, కార్యదర్శి ఆదిత్య కిరణ్, అంబాజీపేట మాజీ మండల పరిషత్ అధ్యక్షులు డి వి వి సత్యనారాయణ వున్నారు

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూ టీ యాప్) స్థానిక కొత్తపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా






కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం ఆర్డీవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్(యూ టీ యాఫ్) ధర్నా నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్‌ను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూ టీ యాఫ్) స్థానిక కొత్తపేట ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ను పునరుద్ధించాలని యూ టీ యాఫ్ సభ్యులు వినతిపత్రం అందజేశారు

## చింతూరు సబ్ కలెక్టర్, ఐటిడిఏ పీఓగా అపూర్వ భరత్ బాధ్యతలు స్వీకరణ



చింతూరు డివిజన్, విశ్వం వాయిస్ న్యూస్: అల్లూరి సీతా రామరాజు జిల్లా చింతూరు సబ్ కలెక్టర్ గా మరియు ఐటీడీఏ పీఓగా శ్రీ అపూర్వ భారత్ ఐఏఎస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన సత్య సాయి జిల్లా పెనుగొండ సబ్ కలెక్టర్ గా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఐటీడీఏ పీవోగా పనిచేసిన కావూరి చైతన్య జి ఏ డి కి రిపోర్ట్ చేసి ఉన్నారు.

## అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్)గా కే.శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరణ



రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: శుక్రవారం ఉదయం జిల్లాకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్)గా కే. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించి, అనంతరం అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎస్. రాజశేఖర్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు.

## భాష్యం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ సంబరాలు



అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం భాష్యం పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాష్యం పాఠశాలల జోనల్ ఇంచార్జ్ జవ్వాది వెంకట శ్రీనివాస్ గిడుగు వెంకట రామమూర్తి, ధ్యాన్ చంద్ చిత్రపటాలకి పూల మాలలు వేసి నివాళులర్పించి, విద్యార్థులకు తెలుగు భాష మరియు క్రీడల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థిని విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడే వేషధారణలతో చూపరులను ఆకట్టుకొన్నారు. పురాతన నాణాలు, చెక్క బొమ్మలు, తాళపత్ర గ్రంధాలు మరియు పిండివంటలను ప్రదర్శించారు వ్యాసరచనలు మరియు తెలుగు పద్యాల పోటీలలో పాల్గొని బహుమతుల్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ సిహెచ్ రవి, చాంప్స్ ఇంచార్జ్ కె నాగశ్రీ, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు తరాలకు సురక్షితమైన పర్యావరణం అందించాలి

## వన మహోత్సవ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, దిని ద్వారా సమాజానికి మేలు చేసినవారం అవుతామని కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కాకినాడ జేఎన్టీయూలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమానికి ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా ముఖ్య అతిథులుగా హాజరై, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నేడు వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకరం చుట్టిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాకినాడ పార్లమెంటు పరిధిలోని ప్రతి గ్రామంలోను మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన, సురక్షితమైన పర్యావరణాన్ని అందించేలా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా కాలుష్యం ఆవరించి ఉందని, విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా సమాజానికి మేలు చేసిన వారం అవుతామన్నారు. ఈ మొక్కలను కాపాడుకుంటూ భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణం అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అనంతరం జేఎన్టీయూ అల్లూమినియం ఆడిటోరియంలో కళాశాల విద్యార్థులతో ప్రత్యేక సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, జేఎన్టీయూ రెక్టార్ రమణ, కాకినాడ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య, సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున, అటవీ శాఖ అధికారులు హాజరయ్యారు. వన మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా సబ్ డివిజనల్ అటవీ శాఖ అధికారిణి అనూష ..అందరితోను ప్రతిజ్ఞ చేయించారు. వనమహోత్సవ కార్యక్రమం సందర్భంగా గత నాలుగు రోజులుగా జిల్లా అటవీశాఖ ద్వారా సుమారుగా 40 వేల మొక్కలు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. మొక్కలు నాటడం, పచ్చదనం, పర్యావరణ ఆవశ్యకతను విశిష్టతను వివరిస్తూ శంఖవరం ఏపీ మోడల్ స్కూల్ కి చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థిని స్వాతి, కాకినాడ ఎండోమెంట్ పాఠశాలకు చెందిన



పదో తరగతి విద్యార్థిని ఎం.జయలక్ష్మి ఉపన్యాసించారు. గ్రీన్ ఫీల్డ్ అంధుల పాఠశాల విద్యార్థులు "చెట్టమ్మా చెట్టమ్మా- పచ్చాని చెట్టమ్మా, నువు లేక మానవ మునుగడ లేనేలేదోయమ్మా"..అంటూ పాడిన పాట సభలోని అందరిని విశేషంగా ఆకట్టుకుంది. పర్యావరణ ప్రాముఖ్యతను తెలియపరుస్తూ అటవీ శాఖ రూపొందించిన పోస్టర్ ను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జేఎన్టీయూ రెక్టార్ రమణ, కమిషనర్, భావనా, జేసీ రాహుల్ మీనా ఇతర అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా తన పాఠశాల, కళాశాల విద్యాభ్యాసం రోజులు గుర్తుకు వచ్చాయని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నేడు జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కల నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుకునేందుకు పచ్చదనం, చెట్టులు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంచాలని లక్ష్యంతో ఈ వనమహోత్సవ కార్యక్రమాన్ని చెప్పడం జరిగిందన్నారు. జాతీయ అటవీ విధానాన్ని అనుసరించి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణం ప్రకారం 33 శాతం అటవీ ప్రాంతం ఉండాలన్నారు. కానీ రాష్ట్రంలో 29.3 శాతం అటవీ ప్రాంతం మాత్రమే ఉందన్నారు. అటవీ ప్రాంతాన్ని, పచ్చదనాన్ని పెంచే దిశగా 2016లో మిషన్ హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో వనమహోత్సవం, ప్రకృతి పిలుస్తుంది వంటి కార్యక్రమాలు చేపట్టడం ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. జేఎన్టీయూ రెక్టార్ రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం కాకినాడ జేఎన్టీయూలో వివిధ రకాల మొక్కల పెంపకానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావనా పేర్కొన్నారు. జీరో వేస్ట్ నగరంగా కాకినాడను తీర్చిదిద్దేందుకు సాయి శక్తుల కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. వనమహోత్సవం యొక్క ఆవశ్యకతను ప్రతి ఒక్కరు గుర్తించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు. ప్రస్తుత రోజుల్లో అందరి గృహాల దగ్గర మొక్కలు నాటే స్థలం లేకుండా పోతుందని జిల్లా పంచాయతీ అధికారి కె భారతి సౌజన్య అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్లాస్టిక్ వాడకం మితిమీరి పోయిందని, ప్లాస్టిక్ ని నిర్వీర్యం చేయడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు జేఎన్టీయూ ఇంజనీరింగ్ విద్యార్థులు వినూత్న ఆలోచనలతో కొత్త ప్రాజెక్టుల రూపకల్పనకు కృషి చేయాలన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఏ వెంకటలక్ష్మి మాట్లాడుతూ కాకినాడలో పచ్చదనాన్ని అభివృద్ధి చేసేందుకు అందరూ కృషి చేయాలి అన్నారు. పట్టణీకరణ అభివృద్ధి చెందడంతో మొక్కలు నాటే స్థలం తగ్గిపోతుందని ఆమె తెలిపారు. మొక్కలు పెంపకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించి, పర్యావరణ సమతుల్యతను కాపాడాలని ఆమె తెలిపారు. మొక్కలు నాటడమే కాకుండా ఆ మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలని సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డీ.నాగార్జున పేర్కొన్నారు. పచ్చదనాన్ని పెంపొందించడం ద్వారా మన భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని అందించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సైనిక వెల్ఫేర్ అధికారి కృష్ణారావు, సోషల్ ఫారెస్ట్రీ రేంజ్ ఆఫీసర్ సత్యప్రభ, కాకినాడ రేంజ్ ఆఫీసర్ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మజ, కాకినాడ డివిజన్ అటవీ శాఖ సిబ్బంది, జిల్లా అటవీ శాఖ అధికారులు, జేఎన్టీయూ విద్యార్థిని విద్యార్థులు, ఆదిత్య కళాశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలను విజయవంతం చేయండి

- నిమజ్జనం సాగే మార్గాల్లో పటిష్ట బందోబస్తు, భారీ క్రేన్లను నిమజ్జనానికి అందుబాటులో ఉంచండి
- అధికారులకు దిశానిర్దేశం చేసిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా...

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** సెప్టెంబర్ 7న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని అధికారులందరూ సమన్వయంతో పనిచేసి జిల్లాలో నిమజ్జన వినాయక వేడుకలను విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కోర్టు హాలు సమావేశ మందిరంలో వినాయక చవితి, నిమజ్జన ఉత్సవాల నిర్వహణపై జేసీ ఆధ్వర్యంలో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక నిమజ్జనం సందర్భంగా నగరంలోని ఘాట్ ల వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై శాఖల వారీగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను పర్యావరణానికి హాని కలవకుండా శాంతియుతంగా జరుపుకునే విధంగా జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఉత్సవ కమిటీలు, శాంతి సంఘాల వారిచే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. విగ్రహాల తయారీకి రసాయన రంగులను వాడకుండా సహజసిద్ధమైన రంగులను వాడేలా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. మట్టితో చేసిన విగ్రహాలను ప్రతిష్టించేలా ఉత్సవ కమిటీలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు . నవరాత్రులకు గణేష్ ఆలయాలు బహిరంగ ప్రదేశాల్లో రోడ్లపై విగ్రహాలను ప్రతిష్టించడం కొరకు సంబంధిత శాఖలు రెవెన్యూ, పోలీస్, స్థానిక సంస్థలు,విద్యుత్, అగ్నిమాపక శాఖలో నుంచి అనుమతి



పొంది తర్వాత మాత్రమే కమిటీ విగ్రహ ప్రతిష్ట చేయాలని ఆయన సూచించారు. ఈ వేడుకలకు బాణాసంచా కాల్చడం నియంత్రించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా చూడాలని ఆయన అన్నారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు కాలుష్య నియంత్రణ మండలి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జనంకు ముందు నిమజ్జనం తర్వాత నీటి కాలుష్య శాతాన్ని కాలుష్య నియంత్రణ మండలి పరీక్షించాలని కాలుష్య నియంత్రణ మండలి అధికారులకు జేసీ సూచించారు. కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘాట్ల వద్ద చేపడుతున్న ఏర్పాట్లను మున్సిపల్ అధికారులు జేసీకి వివరించారు. ఘాట్ల వద్ద స్టేజ్, తాగునీటి స్టాళ్ల ఏర్పాటు, బారికేడింగ్, హైడ్రాలిక్ క్రేన్లు, ఎల్ఈడి లైటింగ్, ఫ్లడ్ లైట్లు, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టం, స్టేజి నిర్మాణాలు మొదలైన ఏర్పాట్లను చేపడుతున్నట్లు కార్పొరేషన్ అధికారులు జేసీకి వివరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ సెప్టెంబర్ నెల 7వ తేదీన వినాయకచవితి పర్వదినం మొదలుకానుందని, తొలిరోజు నుంచే ఘాట్ల వద్ద విగ్రహాల నిమజ్జనానికి ఏర్పాట్లు సిద్ధంగా ఉండాలన్నారు. వినాయక చవితి మొదలైన మొదటి రోజు 7వ తేదీ, మూడో రోజు 9వ తేదీ, ఐదో రోజు 11వ తేదీన సామూహిక నిమజ్జనం చేయడానికి ఎక్కువ సంఖ్యలో విగ్రహాలు వచ్చే అవకాశం వున్నందున అందుకు తగ్గట్లుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఎక్కువ కెపాసిటీ గల క్రేన్లను ఘాట్ల వద్ద అందుబాటులో వుంచాలని ఆదేశించారు. విగ్రహాల ఏర్పాటు, విద్యుత్, మైక్ పర్మిషన్లు ఎప్పటిలాగా ముందుగా అనుమతులకు దరఖాస్తులు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. నిమజ్జనానికి విగ్రహాలు తరలించే మార్గల్లో విద్యుత్ తీగలు విగ్రహాలకు అడ్డురాకుండా విద్యుత్‌శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఘాట్ల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను జేసీ ఆదేశించారు. ఘాట్ల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా గజ ఈతగాళ్లను, పడవలను అందుబాటులో ఉంచాలని ఫైర్, మత్స్యశాఖ అధికారులకు సూచించారు. నగరంలో విగ్రహాల నిమజ్జనం సమయంలో శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు తీసుకోవాలని ఎస్పీలకు సూచించారు. ఘాట్ల వద్ద మెడికల్ క్యాంపులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. నగర గణేష్ ఉత్సవ సమితి సభ్యులు చేసిన పలు సూచనలను కూడా జేసీ పరిగణలోనికి తీసుకుని, అందుకనుగుణంగా అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో డీఆర్వో డా.డి.తిప్పే నాయక్, పెద్దాపురం ఆర్డీవో సీతారామారావు, కాకినాడ ఆర్డీవో ఈట్ల కిషోర్ , పోలీస్, మున్సిపల్, విద్యుత్, వైద్య ఆరోగ్యం, ఆర్అండ్‌బి, మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు, నగర గణేష్ ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు దూసర్లపూడి రమణ రాజు, పూర్వపు అధ్యక్షులు గౌరవ సలహాదారులు దువ్వూరి సుబ్రహ్మణ్యం, కన్వీనర్ యామినీ రెడ్డి మాలకొండయ్య, కాకినాడ రూరల్ కన్వీనర్ రంబాల వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్ కాకినాడ సిటీ సాలగ్రామ లక్ష్మి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ బీచ్ పార్క్‌ను సుందరీకరణ చేయండి

- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్

**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ రూరల్ మండలంలోని వాకలపుడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అనువుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. కాకినాడ మునిసిపల్ కమిషనర్ భావన, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా లతో కలిసి పంచాయతీ, సర్వే, పర్యాటకశాఖ, శిల్పారామం అధికారులతో కాకినాడ సముద్ర తీర ప్రాంతంలో నిర్వహిస్తున్న కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబర్ రెండు నాటికి వాకలపుడి వద్దనున్న ఎన్టీఆర్ బీచ్ పార్క్ సందర్శకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హరిత రిసార్ట్స్ ను కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు వివిధ శాఖల అధికారులు




ప్రణాళిక ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్లాస్టిక్ రహిత, పర్యావరణ సహిత, క్లీన్ అండ్ గ్రీన్ గా నిర్వహించాలని సందర్శకులకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని కోరింగ ఓ ఎం ఆపరేటర్‌ను కలెక్టర్ ఆదేశించారు. శిల్పా రామం, బీచ్ ఫ్రంట్ పర్యాటక ప్రదేశాల వద్ద ఎవరికి కేటాయించని ప్రభుత్వ భూముల వివరాలు సర్వే నెంబర్లతో సహా, క్షుణ్ణంగా సర్వే చేసి సమర్పించాలన్నారు. శిల్పారామం వద్ద మంచి నీటి వసతి కల్పించడంతో పాటు సందర్శకుల సంఖ్య పెంచాలన్నారు. ఈ సమస్యను సెప్టెంబర్ 20 నాటికి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, సర్వే ఏడి బి.లక్ష్మీ నారాయణ, పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ వి.స్వామి నాయుడు, డివిజినల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి పసుపులేటి పోశయ్య, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తూర్పుగోదావరి జిల్లా పర్యాటకశాఖ అధికారి వెంకటాచలం, డీఈ సత్యనారా యణ, ఏఈ వెంకటేష్, శిల్పారామం ప్రతినిధి మోహన్ తేజ ఇతర అధికారులు, అధికారులు పాల్గొన్నారు.



# ముద్దుగా కేతిక పాప..

యూట్యూబర్‌గా కెరీర్ ప్రారంభించిన కేతిక శర్మ, మోడలింగ్ ద్వారా సినిమా రంగంలోకి ప్రవేశించింది. ఆకాష్ పూరి సరసన 'రొమాంటిక్' సినిమాతో హీరోయిన్‌గా అడుగుపెట్టిన కేతిక, మొదటి చిత్రంతోనే మంచి గుర్తింపు సంపాదించింది. సినిమాలో తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా గ్లామర్ రోల్స్‌లో తన సొగసులతో ఆకర్షణీయంగా కనిపించింది. ఆ సినిమా అనంతరం కేతికకు కొత్త అవకాశాలు వచ్చాయి. నాగ శౌర్యతో 'లక్ష్య' సినిమాతో పాటు వైష్ణవ్ తేజ్ సరసన 'రంగ రంగ వైభవంగా'లో నటించింది. అయితే, ఈ రెండు సినిమాలు ఆశించిన స్థాయిలో ఆడకపోవడంతో కేతికకు పెద్దగా గుర్తింపు రాలేదు. అయినప్పటికీ, తన అందం, యాక్టింగ్ ప్రతిభతో కుర్రతరం మనసులు గెలుచుకుంటూనే ఉంది. ఆ తర్వాత పవన్ కళ్యాణ్, సాయి తేజ్ నటించిన 'బ్రో' సినిమాలో ఛాన్స్ దక్కించుకుంది. ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని సాధించినప్పటికీ, కేతికకు ఆశించినంత గుర్తింపు మాత్రం రాలేదు. అయినప్పటికీ, సోషల్ మీడియాలో ఆమె క్రేజ్ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం కేతిక తనకు సరైన అవకాశాలు రావాలని ఎదురు చూస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ, కొత్త ఫోటోషూట్లను పంచుకుంటూ, ఫాలోవర్స్‌ను ఆకట్టుకుంటోంది. త్రోబ్యాక్ ఫోటోలు, స్టైలిష్ లుక్స్ తో ఆమె ఆకట్టుకుంటోంది. రీసెంట్ గా అమ్మడు మరోసారి స్టన్ అయ్యేలా దర్శనమిచ్చింది. పెదవులు రౌండ్ గా చేసి తన కురులను అలా వదిలేసింది. ఫ్రేమ్ లో అమ్మడు ఎంతో చూడముచ్చటగా ఉందని ఫాలోవర్స్ పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. టాలీవుడ్‌లో మంచి బ్రేక్ కోసం కేతిక ఎదురుచూస్తున్న ఈ సమయంలో, తన టాలెంట్‌ను చూపించేందుకు అమ్మడు సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తోంది.


సినీ వాయిస్ CINEMA

# మత్తు వదలరా 2- మరోసారి తస్కరించుట

2019లో విడుదలైన 'మత్తు వదలరా' సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చిన ఈ చిత్రం ఊహించని విధంగా ఆడియన్స్ నుండి అద్భుతమైన స్పందన అందుకుంది. ఈ చిత్రంలో ట్విస్ట్‌లు, సస్పెన్స్-థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేయగా, కీరవాణి కొడుకు శ్రీసింహా ఆ సినిమాతో హీరోగా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును అందుకున్నాడు.



రితేష్ రానా దర్శకత్వం వహించిన ఈ సినిమాలో శ్రీసింహాతో పాటు సత్య చేసిన కామెడి రోల్ బాగా వర్కౌట్ అయ్యింది. ఇక ఈ చిత్రానికి సీక్వెల్ రాబోతోందన్న వార్తలు కొన్ని నెలల కిందటే బయటకు వచ్చాయి. ఫైనల్ గా సెప్టెంబర్ 13న థియేటర్లలో విడుదల కానున్నట్లు సోమవారం ప్రకటించడం జరిగింది. ఈ అనౌన్స్‌మెంట్‌తో పాటు ఇప్పుడు స్పెషల్ టీజర్ ను కూడా రిలీజ్ చేశారు. టీజర్ విషయానికి వస్తే.. సోషల్ మీడియాలో ట్రెండ్ అయిన విషయాలను కాంట్రవర్సీలను గట్టిగానే టచ్ చేశారు అనిపిస్తోంది. వెన్నెల కిషోర్ సీరియస్ కామెడీ ప్రెస్ మీట్ తో మొదలైన సీన్స్ చాలా ఆసక్తికరంగా ఉండబోతున్నట్లు తెలుస్తోంది. టీమ్ అంటూ హీరోతో పాటు సత్య స్పెషల్ ఆఫీసర్లుగా కనిపిస్తున్నారు. మోస్ట్ ఎమెర్జెన్సీ సిచువేషన్స్ ను డీల్ చేసే ఈ ఇద్దరు మళ్ళీ డబ్బుల కోసం ఏ విధంగా అడుగులు వేశరనే పాయింట్ హైలెట్ అవుతోంది. ఇక వీరికి పై ఆఫీసర్ పాత్రలో రోహిణి కనిపిస్తున్నారు. డెలివరీ భాయ్ గా చేశాను, స్పెషల్ ఏజెంట్ గా చేసినా జీతం సరిపోవడం లేదని హీరో క్యారెక్టర్ ను మళ్ళీ అదే స్టైల్ లో హైలెట్ చేశారు. ఇక హీరోయిన్ ఫారియా కూడా ఏదో యాక్షన్ రోల్ లో కనిపిస్తున్నట్లు అర్థమవుతుంది. దొంగతనం చేయడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించగా.. సత్య తస్కరించుట డైలాగ్ కూడా హైలెట్ అయ్యింది. డ్రగ్స్ కావాలా నీకు.. పెద్ద పెద్ద హేమాహేమీలే దొరికిపోయారురా.. అంటూ సత్య చెప్పిన డైలాగ్ కూడా హాట్ టాపిక్ గా నిలిచేలా ఉంది.



## శామా సికిందర్

# సూపర్ హాట్ షో!

బాలీవుడ్ బ్యూటీ షామా సికిందర్ ఇన్ స్టా యాక్టివిటీ గురించి చెప్పాల్సిన పనిలేదు. నటి కన్నా..హాట్ గాళ్ల్ గా నెట్టింట ఓ సంచలనం. నిరంతరం సూపర్ హాట్ ఫోటోలతో యువతలో హాట్ టాపిక్ అవ్వడం అమ్మడి ప్రత్యేకత. ఈ విషయంలో మిగతా భామలందరి కంటే షామా సమ్ థింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంది. డిజైనర్ ఎంపికల్లో తనదైన హాట్ అప్పిరియన్స్ తో గిలిగింతలు పెడుతుంది. తాజాగా సొగసరి వంగపువ్వు రంగు టైట్ ఫిట్ లో కవ్వింపు చర్యకు దిగింది. ఇదిగో ఇక్కడిలా టాప్ టూ బాటమ్...ఫ్రంట్ టూ బ్యాక్ అంటూ తనలో బ్యూటీని మరోసారి హైలైట్ చేసింది. క్లోజప్ షాట్ లో ఫ్రంట్ నుంచి లాంగ్ షాట్స్ లో బ్యాక్ నుంచి తనదైన మార్క్ అప్పిరియన్స్ తో చూపరులను ఆకట్టుకుంటుంది. మరోసారి క్లీవేజ్ షోతో కుర్రాళ్ల హృదయాల్ని ఛిద్రం చేస్తుంది. అమ్మడి మ్యాకప్..హెయిర్ స్టైల్ ప్రతీది శామాలో బ్యూటీని హైలైట్ చేస్తున్నాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. శామా బ్యూటీపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ ఎన్నో. శామా అందాన్ని వర్ణించడానికి మాటల్లేవ్...మాట్లాడుకోవడాల్లేవ్ అంటూ ఓ యూజర్ పోస్ట్ చేసాడు. సింప్లీ వండర్ ఫుల్ అంటూ మరొకరు. ఇక షామా కెరీర్ సంగతి చూస్తే ప్రేమ్ అగాన్ సినిమాతో బాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత మన్, ది డెడ్లీ పార్ట్, బస్తీ, దూమ్ ధడాకా.కాంట్రాక్ట్. సెక్సాహాలిక్ లాంటి సినిమాల్లో నటించింది. బ్యూటీ చివరిసారిగా నటించిన బైపాస్ రోడ్ రిలీజ్ అయి మూడేళ్లు అవుతుంది. అప్పటి నుంచి కొత్త అవకాశాలేవి అందుకోలేదు.

# సరికొత్త పాత్రల్లో రాణిస్తున్న చిట్టి



హైదరాబాద్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కెరీర్ స్పీడప్ అయిన సంగతి తెలిసిందే. జాతిరత్నాలుతో వెలుగులోకి వచ్చిన అమ్మడు తర్వాత అవకాశాలు బాగానే అందుకుని సక్సెస్ లు మాత్రం రాలేదు. అయినా అమ్మడు వేగం తగ్గలేదు. యధావిధగా ఛాన్సులు అందుకుంటుంది. ప్రస్తుతం అమ్మడి లైనప్ లో మూడు సినిమాలున్నాయి. ఇటీవల రిలీజ్ అయిన పాన్ ఇండియా చిత్రం కల్కి 2898 లోనూ భాగమైన సంగతి తెలిసిందే. తెరపై కనిపించేది కాసేపే అయినా? పాన్ ఇండియా ఐడెంటిటీ దక్కింది. త్వరలో అమ్మడు మత్తు వదలరా 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతోంది. అయితే ఈసినిమాతో తనలో మల్టీట్యాలెంట్ ని బయటకు తీసినట్లు తెలిపింది. సినిమాలో అమ్మడు సొంతంగా ఓ పాట రాసింది. దాన్ని స్వయంగా తానే ఆలపించిందిట. అంతేకాదు ఆ పాటకు తానే కోరియోగ్రఫీ చేసిందిట. విషయం క్రేజీగా లేదు. ఇలా ఎంతమంది హీరోయిన్లు ఒకే సినిమాలో ఇన్ని పాత్రలు పోషించగలరు? ఆ లెక్కన చూస్తే అమ్మడు ట్యాలెంటెడ్ అనే తెలుస్తుంది. సినిమాతో పాటు ఆ పాట కూడా హిట్ అయితే ఫరియా మంచి రచయితగా, కోరియోగ్రాఫర్‌గా, సింగర్‌గా కూడా రాణించొచ్చు. అసలే టాలీవుడ్ లో సరైన రైటర్ల కొరత ఉంది. అందులోనూ లేడీ రైటర్లు అయితే లేనే లేరు. ఆరకంగా ఫరియాకి ఇది మంచి అవకాశమే. వల్లి మయిల్ అనే సినిమాలో నటించింది. మరో రెండు..మూడు సినిమాలు చేస్తే ఫరియా కి అక్కడా మంచి భవిష్యత్ ఉంటుంది.



# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం





**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన రాయవరం శ్రీరామయ్య జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం,జాతీయ క్రీడా దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విప్పర్తి శాంతి సునీత అధ్యక్షతన అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవిశెట్టి కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ సారిక ధనలక్ష్మి, గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉండవల్లి రాంబాబు, కర్రీ శ్రీనివాసరావు, జిల్లా బ్లడ్ బ్యాంక్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి, పోతంశెట్టి శ్రీనివాస రెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు పి రామలక్ష్మణ మూర్తి, వై సూర్యనారాయణ చౌదరి, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పడాల సత్యనారాయణ రెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు రేగడమిల్లి కృష్ణ కిరణ్, దేవరకొండ సుబ్బారావు, పాఠశాల పి.డి నల్లమిల్లి అప్పారెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని విద్యార్థినీ విద్యార్థులకు తెలుగులో వ్యాసరచన, వక్తృత్వం, మంచి దస్తూరి, చిత్రలేఖనము లలో పోటీలను నిర్వహించి దానిలో ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులను ఫణి కృష్ణారెడ్డి ఆర్థిక సౌజన్యంతో బహుమతులను పెద్దల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని గిడుగు రామ్మూర్తి పంతులు, ధ్యాన్ చంద్ గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో స్కూలు సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థి సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి మోసపోకుండా ఉండాలని మండపేట రూరల్ సీఐ పీ దొరరాజు అన్నారు. మండలం కేంద్రం రాయవరం లో శ్రీ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయులు వరాహగిరి సయన్న ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ పీ దొరరాజు పాల్గొని మాట్లాడారు. ఇటీవల కాలంలో దేశంలో సైబర్ క్రైమ్ మోసాలు విపరీతంగా పెరిగిపోవడంతో వాటిని నుండి ఎలా బయటపడలో వివరించారు. అంతేకాకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఎలాంటి నిమాయలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలి, రహదారి భద్రతా నియమాలు, మాదక ద్రవ్యాలు వాడకం వల్ల వారికి జరిగే నష్టాలు, సెల్ఫోన్లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల కలిగే అనర్థాలను గురించి 18 సంవత్సరాల నిండకుండా వాహనాలను నడిపితే ఎటువంటి చట్టాలు ఉంటాయో, ఎటువంటి శిక్షలకు గురి అవుతారో సవివరంగా విద్యార్థినీ విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయవరం సబ్ ఇన్స్పెక్టర్ బుజ్జిబాబు, విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణ సినీ చరిత్రలో ట్రెండ్

# సృష్టించడంలో సాటిలేరెవరు

### నందమూరి బాలకృష్ణ నటనలో వైభవం తేవాలి : గోల్డన్ జూబ్లీ వేడుకలలో గన్ని కృష్ణ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు నట వారసత్వాన్ని అందిపుచ్చుకున్న నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ చరిత్రలో ట్రెండ్ సృష్టించడంలో తనకి ఎవరూ సాటిలేని విధంగా వెలుగొందుతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నందమూరి వంశాభిమానుల సంఘం గౌరవ అధ్యక్షులు గన్ని కృష్ణ అన్నారు. నందమూరి బాలకృష్ణ తెలుగు సినీ పరిశ్రమలో అడుగుపెట్టి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా గన్ని కృష్ణ కార్యాలయంలో గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నందమూరి తారక రామారావు విగ్రహానికి గన్ని కృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం బాలకృష్ణ అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా గన్ని కృష్ణ మాట్లాడుతూ ఎన్టీఆర్ నట వారసత్వాన్ని, రాజకీయ నాయకత్వాన్ని అందిపుచ్చుకున్న నందమూరి బాలకృష్ణ అప్పటికీ, ఇప్పటికీ వన్నెతగ్గకుండా తన నటన వైభవాన్ని ప్రదర్శిస్తూ నిండు పున్నమి చంద్రుడిలా ప్రేక్షకులను అలరింప చేస్తున్నారని పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం 'తాతమ్మ కల' చిత్రంలో నటించిన బాలకృష్ణ అప్పటినుండి తన నటన చాతుర్యంతో తెలుగు సినీ పరిశ్రమలో ట్రెండ్ సృష్టిస్తూ పౌరాణిక, జానపద, ఫ్యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైన్మెంట్ తదితర చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించి రంజింప చేశారని తెలిపారు. నటుడిగానే రాణిస్తున్న ఆయన ఇటు రాజకీయాల్లోనూ హిందూపురం నుంచి మూడుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నికై ప్రజల బాగోగుల కోసం పరితపిస్తున్నారని అన్నారు. సేవా కార్యక్రమాల విషయంలో ఆయన ప్రచారాన్ని కోరుకోరని, తన తల్లి పేరిట క్యాన్సర్ హాస్పటల్ నిర్వహిస్తూ ఎందరికో ఆరోగ్యాన్ని అందిస్తున్నారని తెలిపారు. ఆయన నటన వైభవం ఇలాగే కొనసాగాలని, మరిన్ని చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరింప చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలవలస వీరభద్రం,నందమూరి వంశాభిమానుల సంఘం అధ్యక్షులు గొర్రెల రమణ,కెవి శ్రీనివాస్, సింహాద్రి కోటి లింగేశ్వరరావు, వానపల్లి శ్రీనివాసరావు,కవులూరి వెంకట్రావు, సింహాద్రి సతీష్,అప్పలరాజు,పేరూరి అంజి,కెవిడి భాస్కర్, నాగేంద్ర, సింహాద్రి లోకేష్,ఎవివి సత్యనారాయణ, యాదాల వెంకటరత్నం, గొర్రెల శివ,నవీన్,బత్తినరాజు, ఎల్.రాంబాబు, గొర్స అప్పలకొండ, కె.వినయ్, పాలవలస బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...

భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com